CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 61 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 7 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :61 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 7 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన.. వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ట రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### పాలసీ లోపాల వల్లే ఘోరాలు

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

### కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్సైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

### పటిష్టమైన వ్యవస్థ అవసరం

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే

వివరాలు 2లో..

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం



పాచిపెంట: పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ప్రమాదం చోటు చేసుకుంది . విశాఖ నుంచి జయపుర వెళు న్న ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. ఉదయం 7.45 గంటలకు ఆంధ్రా-ఒడిశా ఘాట్ రోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ఐదుగురు ప్రయాణికులు న్నారు. ఇంజిన్‌లో

వివరాలు 2లో..



## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో'

వివరాలు 2లో..

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



- మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక
- దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య
- ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ

వివరాలు 2లో..

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం
- షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన

వివరాలు 2లో..

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



వివరాలు 2లో..

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్.. డిప్యూటీ సీఎంకు చేదు అనుభవం



- బీహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి
- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం ఓటింగ్ నమోదు
- తొలి దశలో 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి
- లఖిసరాయ్ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత
- ఈ నెల11న రెండో దశ పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో రూ. 11.14 కోట్ల ఆస్తుల అటాచ్
- రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ జప్తు
- ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి సీజ్
- 1XBet యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఈడీ చర్యలు
- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు



భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వారిద్దరికీ చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇదీవ్%, దాని అనుబంధ బ్రాండ్లపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తులలో సురేశ్ రైనా

వివరాలు 2లో..

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది




- మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తునారన్న రాహుల్ గాంధీ
- సోషల్ మీడియాను '21వ శతాబ్దపు మత్తు'గా అభివర్ణన
- భారత యువత ఉద్యోగాలను చైనాకు తరలించారని ఆరోపణ
- నితీశ్ కుమార్ రిమోట్ కంట్రోల్ ప్రధాని చేతిలో ఉందన్న రాహుల్
- ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని యువతకు పిలుపు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు

వివరాలు 2లో..

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు
- మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన
- అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ
- షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి
- తన భార్యను ఏకాంత నిర్బంధంలో ఉంచి వేధిస్తున్నారని ఆవేదన



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత

వివరాలు 2లో..

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రేవంత్ కి ఏమైంది.... లాజిక్ మిస్ ?

తెలంగాణా ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి ఏమైంది అని ఒక చర్చ సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు కానీ ప్రత్యర్థుల మీద ఆయన చేస్తున్న విమర్శలు కానీ ఆవేశాన్ని ఎందుకో బయటపెడుతున్నాయి. విమర్శలు చేసినా లేక తన వాదనను బలంగా వినిపించాలన్నా తర్కం అన్నది ఒకటి ఉంటుంది. రేవంత్ రెడ్డి అయితే తర్కానికి దూరంగా ఎపుడూ స్టేట్మెంట్స్ ఇచ్చిన దాఖలాలు లేవు, అలాగే ఆవేశంతో ఆయన ప్రసంగాలు చేస్తారు కానీ పరిమితులు కూడా ఉంటాయి. కానీ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మాత్రం ఎందుకో రేవంత్ రెడ్డి విషయం మీద ఒక చర్చకు తావిస్తోంది. ఎందుకు ఏమిటి అన్న మాటలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి.

**కాంగ్రెస్ అంటేనే ముస్లిం :**

ఇదేమి స్టేట్మెంట్ అన్నది అంతా అంటున్న మాట. ఆయన ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ముస్లిం అన్నారు, అంతటితో ఆగకుండా ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని కూడా అన్నారు. రైమింగ్ బాగున్నా టైమింగ్ లాజిక్ ఈ స్టేట్మెంట్ కి ఎంత మేరకు ఉంది అన్నదే ఇపుడు అంతా ఆలోచిస్తున్నది. నిజానికి ఇది అర్థం లేని ప్రకటన అలాగే అర్థం లేని వాదనగానే అంతా చూస్తున్నారు. ఈ రకంగా ప్రకటనలు ఇవ్వడం వల్లనే బీజేపీకి భారీగా పొలిటికల్ స్కోప్ ఇచ్చేందుకు అవకాశం ఉంటోంది అని కూడా అంటున్నారు.

**సెక్యూలర్ కి అర్థం :**

ఇదే సభలో రేవంత్ మరో మాట అన్నారు. తాను మొదటి నుంచి సెక్యులర్ అని. మరి సెక్యులర్ అంటే అన్ని మతాలను ఒక్కలా సమానంగా చూడడం కదా అని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం అని ఒక మతం గురించి అంత బాహాటంగా చెబుతూ మాట్లాడితే సెక్యులర్ కి అర్థం ఏమి ఉంటుంది అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇలాంటివి అంతా అంటూ ఉంటారు, వింటూ ఉంటారు, కానీ అవి హద్దులు దాటితేనే రాజకీయంగానే కాదు శతాధిక చరిత్ర కలిగిన పార్టీకి కూడా ఇబ్బందులు వస్తాయని గుర్తు చేస్తున్నాయి. కాంగ్రెస్ అంటే కుల మత వర్గ వర్ణ భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకునే రాజకీయ పార్టీ అని సీఎం హోదాలో చెబితే ఎంత బాగుండది అని అంటున్నారు.

**బీజేపీకే ప్లస్ :**

ఎలా అంటే ఇప్పటికే దేశంలో చూసుకుంటే బీజేపీ మెజారిటీ వర్గం అంటూ హిందూ ఓట్లను కన్సాలిడేట్ చేస్తూ వస్తోంది. అది దేశంలో అనేక ఎన్నికల్లో బయటపడుతోంది. గతానికి భిన్నమైన వాతావరణం ఇది. ఇపుడు తెలంగాణాలో ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో వారి ఆలోచనలు వారి వ్యూహాలు ఎపుడూ పదునుగా ఉంటాయి. అటువంటి నేపథ్యంలో వారికి అవకాశాలు ఇచ్చేలా ఈ విధంగా ప్రకటనలు ఇస్తే సహజంగానే మరో వర్గాన్ని బీజేపీ బాగా దగ్గరకు తీస్తుంది. వారి మదిలో కూడా కొత్త ఆలోచనలు పుట్టేలా ఈ ప్రకటనలు ఉంటాయి అని అంటున్నారు.

**బూమరాంగ్ అవుతాయి :**

ఎన్నికల్లో ఎన్నో చెబుతూ ఉంటారు, ఓట్లను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నాయకులు కానీ పార్టీలు కానీ ప్రకటనలు ఇవ్వడం కానీ విమర్శలు చేయడం కానీ జరుగుతూ ఉంటుంది. అయితే కీలకమైన స్థానాల్లో ఉన్న వారు ఇచ్చే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. వారు ఏ మాత్రం తడబడినా కూడా ఏకంగా ఆయా పార్టీలకే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. అందుకే ఇపుడు రేవంత్ రెడ్డి స్టేట్మెంట్ మీద భిన్నంగా స్పందన వస్తోంది. నిజానికి ఫలానా వర్గానికి తాము ఎంతో చేశామని చెప్పడంలో తప్పు లేదు, కానీ వారే పార్టీ వారితోనే మేము అన్నట్లుగా ఇచ్చే ప్రకటనల వల్ల లాభం లేకపోగా బూమరాంగ్ అవుతుందని అంటున్నారు. రాజకీయంగా వ్యూహాలతో పాటు ఎక్కడ ఎపుడు ఎలా మాట్లాడాలో తెలిసిన రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల వేళ మాత్రం ఎందుకో తడబడుతున్నారని పొరబడుతున్నారని వ్యాఖ్యానాలు అయితే వినిపిస్తున్నాయి. సరే ఇంతలా ఒక వర్గాన్ని సొంతం చేసుకుని ఆయన ఇచ్చిన ఆ స్టేట్మెంట్ వల్ల ఫలితం సానుకూలం అయితే ఫరవాలేదు, కానీ ఏ మాత్రం రివర్స్ అయితే మాత్రం అపుడు దాని ప్రభావం ఏమిటి దాని మూల్యం ఎంత అన్నది తెలుస్తుంది అని అంటున్నారు.

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు..

# విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్-జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3-4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్మెంట్ సిస్టమ్ (ఈ-మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటాయోనన్న ఆసక్తి నెలకొంది.

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, ఆయనను నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తనకు పది, పన్నెండేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమేథిలో ఒక మహిళ తన తండ్రిని నిలదీసిందని గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి అయ్యాక తమకు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని, మీరు ఇంకా దానిని అమలు చేయలేదని, కాబట్టి మీకు ఓటు వేయబోమని ఒక మహిళ నిలదీసిందని తెలిపారు. ఒక దేశ ప్రధానమంత్రితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడారని అన్నారు. రాజీవ్ గాంధీతో అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదని అన్నారు. కానీ ఈ రోజు ప్రతి ఒక్కరు భయపడాల్సి

వస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు హక్కుల గురించి మాట్లాడితే పోలీసులు కొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. అవసరమైతే అధికారులు మీ నోరు కూడా మూయిస్తారని, కానీ ఆ రోజుల్లో అలా లేదని పేర్కొన్నారు. మన దేశ రాజకీయాలకు మహాత్మాగాంధీ పునాది వేశారని, అందులో ప్రజలే సుప్రీం అని వెల్లడించారు. బీహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- మొదటి పేజి తరువాయి

పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి ఉన్నాయని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. 1%ఇదీవ్% అనుబంధ సంస్థలను ప్రమోట్ చేసేందుకు రైనా, ధవన్‌లు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ప్రమోషన్ల కోసం వారికి అందిన చెల్లింపులను, వాటి అక్రమ మూలాలను దాచిపెట్టేందుకు క్లిష్టమైన విదేశీ లావాదేవీల ద్వారా మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ సొమ్మును బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా 1xBet దేశవ్యాప్తంగా 6,000కు పైగా అకౌంట్ల ద్వారా భారీ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు ఈడీ కనుగొంది. వినియోగదారుల నుంచి సేకరించిన నిధులను సరైన కేవైసీ లేకుండా పలు పేమెంట్ గేట్‌వేల ద్వారా మళ్లించి, నిధుల మూలాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. నాలుగు పేమెంట్ గేట్‌వేలపై జరిపిన సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని, 60 బ్యాంకు ఖాతాల్లోని రూ. 4 కోట్లకు పైగా నిధులను ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు రూ. 1,000 కోట్లకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈడీ కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సున్నితమైన బ్యాంక్ ఖాతా వివరాలను గుర్తుతెలియని సంస్థలతో పంచుకోవద్దని కోరింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు తేలితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం (%ఫామీూ%) కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.

తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు.

**షెహబాజ్‌తో చర్చలు లేవు**

ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.

షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. "సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్..

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**డిప్యూటీ సీఎం కారుపై దాడికి యత్నం**

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.

లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్ణియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, విశ్వవిద్యాలయాల నిర్మాణం, ప్రపంచ స్థాయి నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించి బీహార్ విద్యా వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. "మేము మీ జేబుల్లో డబ్బు పెట్టాలనుకుంటున్నాం, బిలియనీర్ల జేబుల్లో కాదు" అని రాహుల్ స్పష్టం చేశారు. తమ మహాఘట్‌బంధన్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%ూూూ%) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం

- మొదటి పేజి తరువాయి

పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలార్పారు

**ఘటనపై మంత్రి సంధ్యారాణి ఆరా**

బస్సు ప్రమాదంపై అధికారులను అడిగి మంత్రి సంధ్యారాణి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలియగానే ఆమె ఘటనాస్థలికి అగ్నిమాపక వాహనాన్ని పంపారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదించాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మంత్రికి అధికారులు తెలిపారు.

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని మంత్రికి ఎస్పీ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ సంయుక్తంగా డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- మొదటి పేజి తరువాయి

అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# లో వోల్టేజ్ సమస్యకు చెక్..!

**అరుకు ఎం పి తనూజరాణి గారి చొరవతో లకేయిపుట్టు లో లో వాల్టేజ్ సమస్య పరిష్కారం**

**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 6** జిల్లా హుకుంపేట మండలం. గూడ పంచాయతీ లకేయిపుట్టు గ్రామంలో సంవత్సరాల తరబడి లో వాల్టేజ్ సమస్యతో ఇబ్బందులకు గురి అవుతున్నప్పటికీ ఈసమస్య తీర్చే నాదుడే లేక ఎన్నో ఏళ్ళు గడిచింది ఐతే ఈసమస్యను లకేయిపుట్టు పీసా కమిటీ ఉపాధ్యక్షులు కంబిడి అశోక్ కుమార్ 22 ఆగస్టు 2025న గ్రీవెన్స్ కు ఫిర్యాదు. పెట్టగా సమస్య త్వరగా పరిష్కారం అవ్వకపోవడంతో అరుకు ఎం పి గుమ్మా తనూజరాణి దృష్టికీ తీసుకు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వారితో మాట్లాడి సానుకూలంగా స్పందించి వెంటనే విధ్యుత్ అధికారులతో మాట్లాడి పనిని వేగవంతం చేసారు ఐతే లకేయిపుట్టు గ్రామంలో క్రొత్త ( డి టి ఆర్ ) ట్రాన్సఫం పోల్స్ వేయుటకు గాను సహకరించిన లకేయిపుట్టు గ్రామ పెద్దలు మహిళలు మరియు యువత మరియు విద్యుత్ పనులు చేయు వారికీ భోజనాలు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ ఒంటూబు శామ్యూల్ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదములు గ్రామస్తులు గ్రామస్తులు తెలియజేస్తున్నామని అన్నారు



# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# జీకే వీధిలోని తొలి డిజిటల్ గృహ గణన శిక్షణ కేంద్రం పరిశీలన

**కలెక్టర్ దినేష్ కుమార్, సెన్సస్ అధికారి జె. నివాస్ పరిశీలన**





గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:దేశవ్యాప్తంగా జరుగబోయే 2027 డిజిటల్ గృహ గణన లో భాగంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గృహాల జాబితా తయారు చేయడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జీకే వీధిలో దేశంలోనే తొలి డిజిటల్ మ్యాపింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం విశేషం.ఈ శిక్షణ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్%-%తెలంగాణ రాష్ట్రాల ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ జె. నివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమం గత మూడు రోజులుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, జీకే వీధిలో కొనసాగుతోంది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "సాంకేతిక ఆధారిత గృహ గణన ద్వారా ప్రజల వివరాలు మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేయగలుగుతాం. జీకే వీధి వంటి లోతట్టు ప్రాంతంలో ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా సాఫ్ట్వేర్ పనితీరు, డిజిటల్ పద్ధతుల అనువర్తనాన్ని పరీక్షిస్తున్నాం," అని తెలిపారు.ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి జె. నివాస్ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా నాలుగు చార్జ్ మండలాలను ఎంపిక చేశాం. అందులో జీకే వీధి ఒక ముఖ్య కేంద్రం. నవంబర్ 10 నుండి 30 వరకు బ్లాక్ లెవెల్ ఎన్యూమరేషన్ (సమాచార సేకరణ) జరగనుంది. తహసిల్దార్ ఛార్జ్ ఆఫీసర్గా వ్యవహరిస్తారు," అని వివరించారు.అతను గతంలో విశాఖపట్నం జాయింట్ కలెక్టర్గా పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, జీకే వీధి వంటి గిరిజన ప్రాంతాల్లో సెన్సస్ నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సులభతరం చేసేందుకు సాఫ్ట్వేర్ను మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమాణి శ్రీపూజ, పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి యం.వి.ఎస్. లోకేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. ప్రసన్నకుమార్, డిప్యూటీ డైరెక్టర్ చంద్రకళ, మ్యాప్ సెక్షన్ రీసెర్చ్ ఆఫీసర్ రమాదేవి, డిపిఏ సి.హెచ్. వెంకటరమణ, ఎస్.ఐ. (గ్రేడ్-2) ఎం. రాజమోహన్ రెడ్డి, తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు, ఎంపీడీఓ బిహెచ్వి రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.





# విలేకరుల చేతిలో కీలుబొమ్మగా మారిన పెందుర్తి ఎమ్మార్వో!

- ప్రభుత్వ భూముల కబ్జాపై స్థానికులు ప్రశ్నలు?
- గెడ్డ భూమిలో బిల్డింగ్ నిర్మాణం - రెవెన్యూ అధికారుల నిశ్శబ్దం!
- రూ.35 లక్షల డీల్ ఆరోపణలు - విలేకరులు, అధికారులు ప్రధాన సూత్రధారులా?
- తప్పుడు పత్రాలతో హైకోర్టును మోసం చేసినవారిపై చర్యలేవి?
- అధికారులపై ప్రజల ఎద్దేవా -'నోటీసులు పంపించుకున్న చేతకాని పరిపాలన!'
- నకిలీ పట్టాలతో మోసం చేసిన వారిపై కఠిన చర్యలకు ప్రజల డిమాండ్!
- తప్పుడు పత్రాలతో హైకోర్టును మోసం చేసిన వారిపై చర్యలేకపోవడం స్థానికుల్లో ఆగ్రహం!

**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 6** : విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, పురుషోత్తపురం, సర్వేనెం.8, గెడ్డలో కడుతున్న పక్కా బిల్డింగ్ మరోసారి వివాదాస్పదంగా మారింది. గతంలో నేలమట్టం చేసిన రెవెన్యూ గెడ్డ భూమిపై ఇప్పుడు బిల్డింగ్ కట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) పాత్రపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**గెడ్డ భూమిలో బిల్డింగ్ నిర్మాణం - రెవెన్యూ అధికారుల నిశ్శబ్దం..**

సర్వే నెం.8లో ఉన్న రెవెన్యూ గెడ్డ భూమిలో బిల్డింగ్ నిర్మాణం జరుగుతుండగా, సంబంధిత సర్వే నెం.5 పట్టాతో హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చినట్లు సమాచారం. స్థానికుల ప్రకారం ఇది పూర్తిగా తప్పుడు సర్వే నెంబర్ ఆధారంగా తీసుకున్న ఆదేశం అని, ప్రభుత్వం భూమిపై అక్రమ నిర్మాణాన్ని న్యాయపరమైన కవచంతో కప్పిపుచ్చే ప్రయత్నమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రూ.35 లక్షల డీల్ ఆరోపణలు -విలేకరులు, అధికారులు ప్రధాన సూత్రధారులా..**

ప్రభుత్వ భూమిని ఇల్లు కట్టేందుకు రూ.35 లక్షల డీల్ కుదిరిందన్న ఆరోపణలు స్థానిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంలో కొంతమంది విలేకరులు, అధికారులు ప్రధాన సూత్రధారులుగా ఉన్నారనే మాట వినిపిస్తోంది. ఎమ్మార్వో విలేకరుల ఒత్తిడికి లోనై కీలుబొమ్మగా మారిపోయారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**తప్పుడు పత్రాలతో హైకోర్టును మోసం చేసినవారిపై చర్యలేవి..**

హైకోర్టును తప్పుడు సర్వే వివరాలతో మోసం చేసిన పిటిషనర్పై ఇప్పటివరకు ఎటువంటి కేసులు నమోదు చేయకపోవడం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిపై నిర్మాణం స్పష్టంగా కనిపిస్తున్నా, ఎమ్మార్వో మాత్రం నిశ్శబ్దంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అధికారులే తప్పు పత్రాల ఆధారంగా చర్యలు తీసుకోకపోతే ప్రజలు, న్యాయం ఎక్కడ వెతుక్కోవాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారులపై ప్రజల ఎద్దేవా - 'నోటీసులు పంపించుకున్న చేతకాని పరిపాలన..**

తప్పుడు సర్వే నెంబరుతో హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి, అదే పత్రాలతో రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, గుంటూరు, విశాఖ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్ లకు నోటీసులు పంపించడమే కాకుండా, అధికారులు దీనిపై స్పందించకపోవడం ప్రజల్లో మరింత అసంతృప్తిని పెంచుతోంది. నోటీసులు వచ్చినా స్పందించని, ప్రభుత్వ భూమిని కాపాడలేని అధికారులు ఎలా ప్రజా సేవకులు?" అంటూ ఎద్దేవా చేస్తున్నారు.

**నకిలీ పట్టాలతో మోసం చేసిన వారిపై కఠిన చర్యలకు ప్రజల డిమాండ్..**

ప్రభుత్వ గెడ్డ భూమిపై అక్రమ నిర్మాణం జరిపిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, భవనాన్ని కూల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




తప్పుడు పత్రాలతో హైకోర్టును మోసం చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు పట్టుబడుతున్నారు.

"ప్రభుత్వ భూములు ప్రజల సొత్తు %-% వాటిని కాపాడటం రెవెన్యూ అధికారుల ప్రథమ కర్తవ్యం" అని ప్రజలు అభిప్రాయం పడుతున్నారు. పెందుర్తి మండలంలో ఈ భూమి వివాదం కేవలం ఒక అక్రమ నిర్మాణం విషయం కాదు. ఇది వ్యవస్థలో ఉన్న లోపాలు, అధికారుల నిర్లక్ష్యం, మరియు నైతిక విలువల క్షీణతకు ప్రతీక. ఈ ఆరోపణలపై జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ శాఖ తక్షణ విచారణ ప్రారంభించి, ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


పెన్ పవర్

రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా!

# జిల్లా కలెక్టర్ తక్షణ స్పందనతో ప్రభుత్వ భూమి రక్షణ

**గోపాలపట్నం యు.ఎల్.సి. ల్యాండ్పై చర్యలు**

**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 6 :** ఆగస్టు 23, 2025న "పెన్ పవర్"లో ప్రచురితమైన కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా అనే వార్తకు జిల్లా కలెక్టర్ తక్షణ స్పందన తెలిపారు. వార్తలో గోపాలపట్నం మండలం పరిధిలోని యు.ఎల్.సి. (అర్బన్ ల్యాండ్ సీలింగ్) ల్యాండ్పై ఒక ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అక్రమంగా ఆక్రమణలు జరిపారని, విఆర్ఓ సుబ్రహ్మణ్యం ఈ వ్యవహారానికి ప్రధాన సూత్రధారుడని ఆరోపణలు వచ్చాయి. ఈ వార్త ప్రాచుర్యంలోకి వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ స్వయంగా దృష్టి సారించి, అధికారులను దర్యాప్తు చేయమని ఆదేశించారు.

**సర్వే నిర్వహణ - భూమి స్థితి నిర్ధారణ..**

కలెక్టర్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మరియు గోపాలపట్నం రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించారు. సర్వేలో సర్వే నెం.124/3%ఙ2 - విస్తీర్ణం 376 చ.గ.లు, యు.ఎల్.సి. ల్యాండ్గా, సర్వే నెం. 122/1 - విస్తీర్ణం 394 చ.గ.లు, ప్రభుత్వ గెడ్డ భూమిగా గుర్తించబడినట్లు నిర్ధారించారు.

**ప్రభుత్వ భూమి రక్షణ చర్యలు..**

సర్వే ఫలితాల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, సంబంధిత స్థలాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. భూమి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా శాశ్వత రక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలతో, కోట్లు రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ భూమి భద్రతతో ప్రభుత్వ అధీనంలో నిలిచింది.

**ప్రెస్ నోట్ విడుదల..**

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఈరోజు విడుదల చేసిన ప్రెస్ నోట్లో ప్రభుత్వ భూములు ప్రజాస్వామ్య ఆస్తులు. ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలు అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారంతో ప్రభుత్వ భూములను రక్షించటం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.

**కలెక్టర్కు ప్రజల్లో ప్రశంస..**

జిల్లా కలెక్టర్ వేగవంతమైన స్పందనతో ప్రజల్లో విశ్వాసం నెలకొంది. ప్రభుత్వ భూముల కబ్జా దందాపై ఈ చర్య ఒక గట్టి హెచ్చరికగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. పెన్ పవర్ వార్తలో వెలుగుచూసిన ప్రభుత్వ భూమి కబ్జా కేసుపై జిల్లా కలెక్టర్ తక్షణ స్పందనతో యు.ఎల్.సి. మరియు ప్రభుత్వ భూములు రక్షించబడ్డాయి. ఇది విశాఖ జిల్లా పరిపాలన చురుకుదనాన్ని ప్రతిబింబిస్తుంది.



## డోకులూరులో పొలంబడి కార్యక్రమం నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:** గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని డోకులూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు మాట్లాడుతూ, ఇటీవల తుఫాను కారణంగా వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో చీడపీడల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వరి పంట తరవాత పొలాలు ఖాళీగా ఉంచకుండా జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయవచ్చని, అదేవిధంగా కొమ్ముశెనగ పంటను కూడా రైతులు సాగు చేయడం ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని తెలిపారు.ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకంలో భాగంగా పప్పు దినుసు పంటలైన పెసర, మినుము విత్తనాలు రైతులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే సైకిల్ వీడర్లు కూడా రైతులకు రాయితీ ధరల్లో అందజేస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు నాగ శంకర్, గిరిజన వికాస్ సభ్యులు సత్యనారాయణ, బాలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండలం సమస్యలపై కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కు జీకే వీధి మండల పరిధిలోని పలు గ్రామాల అభివృద్ధి పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ మండల ఎంపీపీ బోయిన కుమారి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, మండలంలో ఇంకా పలు రహదారులు, వంతెనలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వినతి పత్రంలో ఆమె సూచించిన అంశాలు:దామనపల్లి పంచాయితీ భీమవరం-%చింతపల్లి రోడ్డు పూర్తి చేయాలి.రింతాడ పంచాయితీ పనసలోద్ది రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి.జీకే వీధి పంచాయితీ పనసపల్లి గ్రామాలకు మంజూరైన రోడ్డు పనులు నిలిచిపోయినందున పునఃప్రారంభం చేయలని. ధారకొండ పంచాయితీ గంగవరం బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలి. కోతి గొంది, నిమ్మపాడు, వీరవరం గ్రామాలకు రహదారి మంజూరు చేయాలి.జర్రెల పంచాయితీ మెయిన్ రోడ్డు 3 కిలోమీటర్లు మరియు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి.జీకే వీధి హెడ్‌క్వార్టర్స్‌లో నిర్మాణంలో ఉన్న కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ పనులు పూర్తిచేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, వైస్ ఎంపీపీ సప్పుగెడ్డ ఆనందరావు, ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు, లక్కవరపు పేట ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, రింతాడ ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, జీకే వీధి కోఆప్షన్ సభ్యులు షేక్ దావీదు రాజు, ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మండల వైసీపీ ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, వైసీపీ నాయకులు వంతల చంటిబాబు,కంకిపాటి నారాయణ, సోబోయి రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలోనే డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి

ప్రభుత్వాన్ని కోరిన ఏఎస్ఆర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు కారే శ్రీనివాస్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తుంటే, ఆ అథారిటీని చింతపల్లి ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కారే శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో జరిగిన జిల్లాల పునర్విభజనపై ఉపసంఘ సమావేశంలో, అల్లూరి జిల్లా విస్తీర్ణం విస్తారంగా ఉండడం వలన ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడానికి దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తోందని, అందువల్ల డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు అవసరమని చర్చ జరిగినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో కారే శ్రీనివాస్ మాట్లాడుతూ "డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలనుకుంటే, అది చింతపల్లిలోనే ఉండాలి. ఈ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళికంగా, సామాజికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది," అన్నారు.అతను వివరించిన ప్రకారం, 2022లో అల్లూరి సీతారామరాజు జిల్లాను పాడేరు కేంద్రంగా ఏర్పాటు చేసినప్పుడు, పూర్వ విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి దృష్ట్యా కొత్త జిల్లా ఏర్పాటు చేశారు. అయితే చింతపల్లి ప్రాంతం మాత్రం నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు.1955లో గూడెం అసెంబ్లీ నియోజకవర్గం, 1962లో చింతపల్లి నియోజకవర్గం ఏర్పడి, 2009లో పునర్విభజనలో రద్దు కావడంతో, ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోయిందన్నారు. "అసెంబ్లీ నియోజకవర్గం ఉన్నప్పుడు ప్రభుత్వం నిధులు కేటాయించేది. ఇప్పుడు అధికారులు కూడా ఈ ప్రాంతం వైపు చూడట్లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దకాలంగా మరమ్మతులు కాని ఆర్.వి.నగర్ %-% గూడెం కొత్తవీధి %-% సీలేరు %-% పాలగెడ్డ అంతర్ రాష్ట్ర రహదారి, ఇంకా పూర్తి కాని చింతపల్లి తహసీల్దార్ కార్యాలయ అదనపు భవనం, అభివృద్ధికి నోచుకోని చింతపల్లి ఏరియా ఆసుపత్రి, డాక్టర్ల నివాస భవనాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్, పర్యాటక అతిథి గృహం పరిస్థితులు చూస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతుందని అన్నారు.చింతపల్లి వ్యవసాయపరంగా, పర్యాటకపరంగా కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని గుర్తుచేసి"ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, ప్రభుత్వం చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల అభివృద్ధి కోసం చింతపల్లిలో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి," అని కారే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మన్యం వీరుడు.

* కొమరాడ గురుకుల బాలుర పాఠశాల. విద్యార్థి.



**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ నవంబర్ 06 పెన్ పవర్.** రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి ఎంపిక.కొమరాడ మండలం.కొమరాడ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి. ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రాతిపదికన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విజ్జి స్టేడియం విజయనగరంలో నిర్వహించిన.జావిలిన్ త్రో పోటీలలో అండర్ 17 విభాగంలో వి చరణ్,పదవ తరగతి.విద్యార్థి ప్రథమ స్థానం కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందని విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలనేదే నా ధ్యాయమని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు.విద్యార్థి వి.చరణ్ ను శిక్షణ ఇచ్చిన పిడి.పిఇటి లను ప్రధాన చార్యులు డి.లక్ష్మణరావు, మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మండల కేంద్రంలోనే తాగునీరు కరువాయే..!


* హుకుంపేట లో సురక్షితమైన త్రాగునీరు సదుపాయం కల్పించాలి.!
* ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 6:**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం
హుకుంపేట మండల కేంద్రంలో గత 4 సంవత్సరాల నుండి తాగునీరు సదుపాయం లేక,మొదమాంబ కాలనీ, సిపిఎం కాలనీ, నిలగెడ్డవిధి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
సురక్షితమైన త్రాగునీరు సదుపాయం కల్పించాలని కోరుతూ బాధితులతో కలసి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు,పంచాయితీ అధికారులకు,మండల స్థాయి అధికారులకు మరియు గత ఐటిడిఎ పిఓ ల దృష్టికి అనేక మరులు తీసుకు వెళ్ళాం అని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,వార్డు మెంబర్ అన్నపూర్ణ అన్నారు అధికారులు నాయకులు చుట్టూ తిరిగిన ప్రతిఫలం మాత్రం శూన్యం అంటూ ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు సదుపాయం కల్పించాడంలో అధికారులు విఫలమయ్యారు మరియు తీవ్ర నిర్లక్ష్యం కూడా చేస్తున్నరన్నారూ.
తాగునీరు సదుపాయం కల్పించాడం కోసం లక్షల రూపాయలు వెచ్చించి గుత్తేదారులకు సొమ్ము చేస్తున్నారే తప్ప,ప్రజలకు తాగునీరు అందించలేదన్నారు.నిధులు ఉన్న అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు త్రాగు నీటికి నోచుకోలేదన్నారు.క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణం అంటూ ఆరోపిచారు.
త్రాగు నీటి సమస్యపై రేపటి ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని వారు అన్నారు.ఇందులో భాగంగానే ఈరోజు బాధిత ప్రజలనుండి పిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.ఈకార్యక్రమానికి శాఖ కార్యదర్శి డి కృష్ణమూర్తి నాయకులు పి లింగమూర్తి వార్డు మెంబర్ అన్నపూర్ణ రావణమ్మ, లక్ష్మీ,నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ చైర్మన్ కిడారి పై అసత్య ఆరోపణలు సరి కాదు, కిడారి రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే కిడారిపై అసత్య ప్రచారాలు,

టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగస్వామి



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6::** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం నుండి విశాలాంధ్ర పత్రికలో జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ పై వచ్చిన ఆరోపణపై టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఘాటుగా స్పందించారు జీసస్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రాజకీయాల్లో నిజాయితీగా ఉంటు ప్రజాసేవ చేస్తూ ప్రజల పక్షన్న ఉంటున్న శ్రావణ్ కుమార్ పై విశాలాంధ్రలో శ్రావణ్ కుమార్ అనుచరులు ఎవరికో బెదిరిస్తున్నారని రావడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని శ్రావణ్ కుమార్ పేరు చెప్పి ఎవరు ఎవరిని బెదిరించవలసిన పని అంత అవసరం లేదని చింతపల్లి ప్రాంతంలో ఉన్న ఇల్లు అమ్మినవారు కొన్నవారు అందరూ బాగానే ఉన్నారని మధ్యలో చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు సంబంధం ఏమిటని అబద్ధపు ఆ వాస్తవాలు ప్రచూరించడం వల్ల మీడియా వ్యక్తులపై నమ్మకం తగ్గుతుందని ప్రతి విలేకరిని జీసస్ చైర్మన్ అన్నా అని సంబోధించి మాట్లాడుతారని ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడే కిడారిపై ఇటువంటి రాతలు రాయడం మానుకోవాలని ప్రతి వ్యక్తికి వ్యక్తిగత విషయాలు అనేక ఉంటాయి వ్యక్తుల యొక్క వ్యక్తిగత విషయాలను నాయకులను ఆపదించడం సరికాదని ఇది మీడియా మిత్రులు గమనించాలని గతంలో కిడారి సర్వేశ్వరరావు పై అనావసరపు వార్తలు అబద్ధపు వార్తలు రాయటం వల్ల సర్వేశ్వరరావు ను కోల్పోయే పరిస్థితి వచ్చిందని ప్రజాసేవ చేసే వ్యక్తులపై అబద్ధపు అనవసరపు సంబంధం లేని విషయాలను ప్రచురించటం వల్ల కిడారి అభిమానుల మనోభావాలు గాయపరిచే విధంగా ఉంటుందని నిజాయితీగా రాజకీయాలు చేసే ప్రజాసేవకే అంకితమైన శ్రావణ్ పై ఇటువంటి ఆరోపణలు మానుకోవాలని ఇది కేవలం కిడారి రాజకీయ ఎదుగుదలను చూస్తూ ఓర్వలేక ఎటువంటి ఆరోపణలు చేస్తున్నారని టిడిపిటిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు సగర సుబ్బారావు కర్జా అచ్చిబాబు తదితరాలు ఉన్నారు.

## బంధవీధి గ్రామంలో స్వచ్ఛందంగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని బంధవీధి గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి వెళ్లే చాపరాతిపాలెం – బంధవీధి ప్రధాన రహదారి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి రహదారిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ వాలంటీర్లు ముర్ల అబ్బాయి దొర, నగేష్, అలాగే వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు,సూపర్‌వైజ్ ప్రెసిడెంట్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "వచ్చే 9వ తేదీన శ్రీ లాహరీ కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీటి కుళాయిలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు రానున్నారు. వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ శుభ్రత కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు.గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకొచ్చి రహదారి పరిశుభ్రతకు కృషి చేయడం గ్రామ అభివృద్ధి పట్ల ప్రజల్లో ఉన్న చైతన్యానికి నిదర్శనంగా మారింది.

## కోరుకొండ సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా జరిగిన అన్న సమారాధన

అన్న సమారాధన కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 06:** కోరుకొండ గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి బాబా ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కోరుకొండ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికి ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. తొలిత ఆలయంలో స్వామివారి దర్శించుకుని, భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి కొత్త శకం





★ దోకులూరులో జిల్లా కలెక్టర్ సందర్శన

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 06:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ గురువారం పాడేరు మండలం దోకులూరు గ్రామాన్ని సందర్శించి రైతులలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆయన సందర్శనతో దోకులూరులో ప్రకృతి వ్యవసాయానికి ఒక కొత్త శకం మొదలైందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

సందర్శనలో భాగంగా కలెక్టర్ మొదటగా రైతు కృష్ణరావు స్థాపించిన బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బయో ఇన్‌పుట్ల తయారీ, వాటి వినియోగం, గడువు తేదీల వంటి అంశాలను రైతు కృష్ణరావుతో కలెక్టర్ స్వయంగా చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కృష్ణరావు కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దేశీ విత్తనాల ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శనలో 65కిపైగా దేశీ విత్తన రకాలు ప్రదర్శించారు, కలెక్టర్ వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. స్థానిక విత్తనాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి, రైతులు సంప్రదాయ విత్తనాల వినియోగం పెంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లతో సమావేశమయ్యారు. శిక్షణా విధానాలు, ప్రాక్టికల్ మోడల్స్ గురించి అడిగి తెలుసుకుని, ప్రకృతి వ్యవసాయ విస్తరణలో వారి పాత్ర కీలకమని వారిని ప్రోత్సహించారు.

"ప్రకృతి వ్యవసాయ సూత్రాలను కచ్చితంగా పాటించి, ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ?అనంతరం దేశి వరి వంగడలు, %ూవీ% మరియు %ూ%-గ్రేడ్ మోడల్స్, అలాగే 60కిపైగా పంటలతో ఉన్న బయో డైవర్సిటీ ప్లాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల వైవిధ్యం, నేల ఆరోగ్యం, బయో ఇన్‌పుట్ల వినియోగంపై సూచనలు అందజేశారు. కార్యక్రమం ముగింపులో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీ. బాబు రావు నాయుడు, డిపిఎం లాలం భాస్కర్ రావు కలెక్టర్ గారికి శాలువాతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ సందర్శనతో దోకులూరు గ్రామస్థులు, రైతులు ఉత్సాహంతో నిండిపోయారు.

## మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధి కందమామిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మరియు మినుములూరు అంగన్వాడీ కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్





**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ముందుగా కందమామిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేయడం జరిగింది. 10వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థినులకు సైన్స్ పాఠం ను బోదించారు. విద్యార్థినులకు అందిస్తున్న పోస్తికాహారం గూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోదించడం జరిగింది. వ్యాధులు ప్రభాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేతి గొర్లను కత్తిరించుకోవాలని, భోజనం చేసే ముందు మరియు మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో కడగాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యాసించాలంటే ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు విచ్చేసిన విద్యార్థిని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులకు ఇండ్లకు తీసుకొని వెల్ల రాదని, నాటు మందులను పసరు మందులను తినిపించరాదని, ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు చేయించాలని అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మలేరియా, డయేరియా మరియు ఇతర వ్యాధుల బారిన పడిన విద్యార్థినుల వివరాలను అడిగితెలుసుకున్నారు. స్కూల్ హెల్త్ సేవల ద్వార పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్యం మరియు పోషకాహారం గురించి ఆరోగ్యకరమైన ప్రవర్తనను ప్రోత్సహించడానికి మరియు వివిధ వ్యాధుల నివారణకు, వయస్సుకు తగిన జ్ఞాన పెరుగుదలపై ప్రతి పాఠశాలలో శిక్షణ పొందిన పాఠశాల ఉపాధ్యాయులు /ఆరోగ్య మరియు వెల్నెస్ రాయబారుల ద్వారా అందించబడుతుందని అన్నారు. %ఔ×ఖీూ% మరియు %చీఱణ% కార్యక్రమం ద్వార %×ఖీూ% మరియు అల్బెండజోల్ మాత్రలను అందించడం జరుగుచున్నదని అన్నారు. శానిటరీ న్యాప్‌కిన్ల సరఫరా, వయస్సుకి తగిన టీకాలు, ప్రతి బిడ్డకు ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డు, ప్రాథమిక ప్రథమ చికిత్సపై ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యం ఉన్న 0-6 సంవత్సరాల వయస్సు గల వారిని జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రం (%ఱజు×జ%) స్థాయిలో, 6-18 సంవత్సరాల వయస్సు గల వారికి పరీక్షించి పాఠశాల నుండి రిఫర్ చేసిన తర్వాత అవసరమైన చికిత్స అందించబడుతుందన అన్నారు.

ప్రతి విద్యార్థికి వైద్యం కొరకు సమీప ఆసుపత్రికి తెసుకొని వెళ్ళినప్పుడు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. స్టూడెంట్ హెల్త్ రికార్డ్ లో ప్రతి విద్యార్థికి హెల్త్ స్క్రీనింగ్ మరియు సర్వీస్ వివరాలు నమోదు జరుగునని అన్నారు. వీటిద్వార %=దీూఖ% అన్ని పాఠశాల పిల్ల స్క్రీనింగ్ మరియు రిఫెరల్ రికార్డులు డిజిటలైజ్ చేయబడతాయని. పాఠశాల ఆరోగ్య కార్యకలాపాలకు సంబంధించిన సంబంధిత సమాచారం / %=దీూఖ% కింద నిర్వహించబడుతున్నదని అన్నారు.


ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఉన్న 64 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధి 3,283 అంగన్వాడీ కేంద్రాలలో 1,28,916 బాల లాలికలు మరియు 2,908 పాఠశాలల్లో 1,97,992 మంది చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు చదువుచున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జరిగిన వాతావరణ మార్పుల వలన జ్వరాలు, వ్యాధులు మరియు చర్మ సంబందిత వ్యాధులు ప్రభలే అవకాసం ఉన్నందున ముందస్తు ప్రణాళిక ఆదారంగా పి.హెచ్.సిల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది తక్షణమే పరిక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని ఆదేశించడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ గారు, కందమామడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గున్నారు.

## ఇందిరమ్మ పథకం గృహము కూల్చివేత చేయడం చాలా దుర్మార్గం.

- ★ పాడేరులో ఆదివాసి నిరుపేదోడి పాంగి బొంజు బాబు గృహం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు తహసిల్దార్ సిబ్బంది కక్షపూరితంగా కూల్చివేత చాలా అన్యాయం
- ★ ఇందిరమ్మ పథకం గృహం కూల్చిన అధికారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలి
- ★ భాను సిహెచ్ రావు గంపరాయి
- ★ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిమాండ్.





**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సుండ్రుపుట్ గ్రామములో సుమారు 50 సంవత్సరాలు నుండి పాంగి బొంజుబాబు %ూ/ూ% లక్ష్మయ్య తాత ముత్తాతల కాలం నుంచి పోడు వ్యవసాయ సాగు చేసుకుని జీవిస్తున్న భూమి 1999 నుంచి 2025 వరకు సాగు చేసుకుంటూ నివాసం కొరకు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం వారిచే ఇందిరమ్మ గృహం పథకం క్రింద మంజూరైనా ఇళ్లుని గృహనిర్మాణం చేసుకుని జీవిస్తున్న పాంగి బొంజుబాబు ఇంటిని అల్లూరి జిల్లా పాడేరు తహసీల్దార్ వారు మరియు యాజమాన్యం వెల్లి అమాంతంగా ఈ భూమి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరుకి చెందినదని పాంగి బొంజుబాబు %ూ/ూ% లక్ష్మయ్య నివసిస్తున్న ఇంటిని %జీజదీ% సహాయంతొ ఇంట్లో ఎవరు లేని సమయంలో కూల్చేయడం చాలా దారుణం అలాగే ఈరొజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాను సిహెచ్ రావు గంపరాయి మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు జిల్లా అధికార యంత్రాంగానికి పాంగి బొంజుబాబు కుటుంబానికి చేసిన అన్యాయ వ్యవహారసైలి పట్ల మాట్లాడుతూ పాడేరు ప్రాంతంలో రోడ్లపై అనేకమైన బహుళ అంతస్తులు బినామీల పేర్లతో ఉన్న ఇండ్లను కూల్చని మీరు ఈరోజు పాంగి బొంజుబాబు కి ప్రభుత్వం వారిచే పాడేరు మండల తహసీల్దార్ పొజిషన్ సర్టిఫికెట్ 1999-2000 సం"లో50 సెంట్లు భూమి నీ పొజిషన్ సర్టిఫికేట్ జారీ చేసి ఇచ్చిఉన్నప్పటికీ వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఈ ఆదివాసి నిరుపేదైనా పాంగి బొంజుబాబు ఇంటిని కూల్చేయడం చాలా దుర్మార్గం అలాగే ఏదైతే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు ప్రభుత్వ భూమి పరిధి అని చెప్తున్నా ఈ పాంగి బొంజుబాబు సరిహద్దు ల్లో సుమారు 30 కుటుంబాలు పెద్ద పెద్ద బహుళ అంతస్తులు నిర్మించుకుని జీవిస్తున్నప్పటికి వారిపై ఎటువంటి నోటీసులు జారీ కాని కనీసం ప్రస్తావనే లేదు అటువంటిది పాంగి బొంజుబాబు ఇంటిని కూల్చడం ప్రభుత్వ అధికారుల కక్షపూరిత చర్యలే కనుక బాధిత కుటుంబానికి ఆదుకుంటూ తక్షణమే నష్టపరిహారం 1 కోటి రూపయాలు చెల్లించాలి అలాగె ఈ కూల్చిన ఇళ్లును పునర్నిర్మాణం చేసి ఇవ్వాలని అలాగే ఈ ఇంటిని కూల్చిన వారి పట్ల చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాను, ప్రభ, తదితరులు పాల్గొన్నారు డిమాండి చేశారు.

## సీలేరు పంచాయతీలో రెండవ డ్వాక్రా గ్రామ సంఘం ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామంలోని డ్వాక్రా గ్రామ సంఘంలో గురువారం కొత్తగా రెండవ గ్రామ సంఘం ఏర్పాటు చేయబడింది. సీలేరు వివోలో 56 సంఘాలు ఉన్నాయి, వీటిలో సెర్ప్ ఆదేశాల ప్రకారం ఈ కొత్త సంఘం ఏర్పాటు చేశారు.రెండవ గ్రామ సంఘానికి ముఖ్య పదవులు ఇలా నియమించబడ్డాయి:ప్రెసిడెంటుగా మైలపల్లి సరిత, సెక్రటరీగా లోలుగుల అనురాధ, కోశాధికారిగా యాదాల నాగమణి వివోఏగా పాంగి దుర్గను నియమించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీలేరు డ్వాక్రా సీసీ సోములు,సీలేరు-1 వివోఏ గంగిరి పార్వతి,సర్పంచ్ పాంగి దుర్జో, కూటమి నాయకులు రాము, గోవిందు, బాలకృష్ణ,ముంది, వైసిపి నుంచి స్వర్ణలత, సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనముకై కాఫీ బోర్డు తో యూనియన్ చర్చలు - విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్

గౌరవ అధ్యక్షులు - కె.సత్యాంజనేయ



**పాడేరు,పెన్ పవర్, నవంబర్ 6:**కాఫీ కార్మికుల వేతన సమస్య పరిష్కారం కోరకు కాఫీబోర్డ్ తో చర్చలు జరగనున్నాయని విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ కార్మికులకు కనీస వేతనాలు అమలు జరపాలని అధికారులతో ఈనెల 10వ తేదీన విశాఖపట్నం ఏ.పీ.ఎఫ్.డీ.సి.కాపీ వర్కర్సు యూనియన్ తో చర్చలు జరగనున్న నేపద్యంలో మా యూనియన్ ప్రస్తుతం జరుగుతున్న సమ్మె పిలుపు లో పాల్గొనటం లేదని తెలిపారు. కాఫీ కార్మికుల వేతనాలు పై గత ఏడాది వేరొక యూనియన్ తో అధికారులు చేసిన తప్పుడు ఒప్పందం వల్ల కనీస వేతనాల్లో సగటు కార్మికుడికి రోజుకు 22 రూపాయిలు నష్ట పోయారని తెలియజేశారు. ఈ లోపాన్ని సరిదిద్ది కనీస వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలని ఆనాడే విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ గా అధికారులకు నోటీసు ఇచ్చామని అన్నారు. కానీ నేటివరకు కాఫీ బోర్డు అధికారులు స్పందించకపోవడం వల్లే రోజురోజుకు కాఫీ కార్మికుల్లో తీవ్రమైన ఆందోళన ఎక్కువ అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 10 వ తేదీన జరిగే చర్చల్లో కనీస వేతనం అమలుకై అధికారులు అంగీకరించక పోతే తీవ్రమైన ఆందోళన తప్పదని పత్రిక ప్రకటన ద్వారా సత్యాంజనేయ హెచ్చరించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్ఆర్సిపి. కార్యకర్త కుటుంబానికి చేయూత.

★ రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు రేగం చాణిక్య.



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 6.**అనారోగ్యంతో మృతి చెందిన వైసీపీ నాయకులు శెట్టి లక్ష్మయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య

అరకు నియోజకవర్గం,హుకుంపేట మండలం,పాతకోట పంచాయతీ,పనసపుట్టు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మయ్య గత కొద్దికాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు అన్న

విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,అందుబాటులో లేనందున విషయాన్ని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య కు తెలపడంతో,వారు హుటా హుటిన ఆయా గ్రామానికి చేరుకుని శెట్టి లక్ష్మయ్య పార్థివ దేహాన్ని సందర్శించి,నివాళులర్పించా రు.ఈ సందర్భంగా యువ నేత రేగం చాణక్య ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చి 5000 రూపాయలుఆర్థిక సాయం అందించారు.

ఈ కార్యక్రమంలో

వైసీపీ హుకుంపేట మండల పార్టీ అధ్యక్షులు పాంగి అనిల్

హుకుంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ,పాతకోట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రామలింగం తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త అర్బన్ మొబిలిటీ సదస్సుకు వీఎంఆర్‌డీఏ ప్రతినిధులు ఢిల్లీ పయనం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 06 :**కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు న్యూఢిల్లీ లో జరుగు తున్న 18వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫ రెన్స్ అండ్ ఎక్స్పో%–%2025 కార్యక్రమానికి వీఎంఆర్‌డీఏ (విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ) ప్రతినిధులు హాజరవు తున్నారు.రాష్ట్ర పురపాలక మరియు పట్టణా భివృద్ధి శాఖ తరపున వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె. రమేశ్ సదస్సులో పాల్గొననున్నారు. ఇందు కోసం వారు గురువారం ఢిల్లీకి ప్రయాణమయ్యారు.

ఈ సదస్సులో వీఎంఆర్‌డీఏ పరిధిలో అమలు చేస్తున్న పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, ఆధునిక సదుపాయాల కల్పనపై వారు వివరాలు సమర్పించనున్నారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరు గుతున్న స్మార్ట్ సిటీ, పట్టణ రవాణా, హరిత మౌలిక సదుపాయాల వంటి పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా వీరు పరిశీలించనున్నారు.

ఈ సమావేశం ద్వారా దేశవ్యాప్తంగా జరుగుతు న్న ఆధునిక పట్టణ రవాణా పద్ధతులు, సాంకే తిక పరిజ్ఞానాలపై వీఎంఆర్‌డీఏ ప్రతినిధులు అనుభవాన్ని పంచుకునే అవకాశాన్ని పొందనున్నారు.

# మీ స్పందనకు వందనాలు..

* జనసేన పార్టీ మండల అధ్యక్షుడు. కోటేశ్వర్ పడాల్ కు కృతజ్ఞతలు తెలిపిన రంగరాజుపల్లి గ్రామ ప్రజలు.




**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 6** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, చీకుమదుల పంచాయతీ, రంగరాజు పల్లి గ్రామస్తులు జనసేన పార్టీ హుకుంపేట మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్, చీకుమదుల పంచాయతీ ఇంచార్జ్ కొర్ర రాజారావు మరియు మండల జనసేన పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

గత కొన్నాళ్ళుగా గ్రామంలోని ఇనుప విద్యుత్ స్థంబాలు పూర్తిగా పాడైపోయి శిదిలా స్థితిలో ఉన్నప్పుడు అనేకమార్లు గత ప్రభుత్వ నాయకులకు అధికారులకు తమ తమ గోడు తెలియజేసినప్పటికి ఎవరూ తమసమస్య పరిష్కారం చేయలేదని గ్రామస్తులు అన్నారు. ఇటీవల పంచాయతీ పర్యటన భాగంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ మరియు మండల నాయకులు నాగరాజు, ప్రసాద్ శరభ పర్యటనలో తమ సమస్యలు దరఖాస్తు రూపంలో తెలియజేసిన వెంటనే పై అధికారులతో సంప్రదించి ఇనుప స్థంబాల స్థానంలో కొత్తగా సిమెంట్ స్థంబాలు మంజూరు చేసి తమ సమస్య పరిష్కారం చేసినందుకు కోటేశ్వరరావు పడాల్ కు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.

# ఎస్సీలకు గుర్తింపు వైఎస్ఆర్సిపి నిబద్ధతకు నిదర్శనం

* స్టేట్ పబ్లిసిటీ వింగ్ కార్యదర్శిగా పరవాడ ఈశ్వరరావు నియామకం
* వాసుపల్లి గణేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈశ్వరరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 6** :వైఎస్ఆర్సిపి రాష్ట్ర స్థాయి పబ్లిసిటీ వింగ్ కార్యదర్శిగా పరవాడ ఈశ్వరరావు నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్‌ను ఆసీలమెట్ట కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ పార్టీ పట్ల క్రమశిక్షణ, కఠోర శ్రమను గుర్తించి బాధ్యత ఇచ్చిన అధిష్ఠానానికి, ప్రత్యేకంగా వాసుపల్లి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా ను. పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభా వంతో పనిచేస్తాను అని తెలిపారు.వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గా లకు అత్యున్నత గౌరవం ఇచ్చే పార్టీ వైఎస్ఆర్సి పీ మాత్రమే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ నిధులను దుర్వినియోగం చేస్తోంది. ఈ వర్గాల హక్కుల కోసం వైఎస్ఆర్సిపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

తరువాత వాసుపల్లి గణేష్ కుమార్, పరవాడ ఈశ్వరరావును శాలువా కప్పి సత్కరించారు.

# ఆర్.వి. నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు చేయండి

**అల్లూరి జిల్లా కలెక్టర్ ను కోరిన వైసీపీ నేత అరికట్ల ఆంజనేయులు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ నవంబర్ 6:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆర్.వి. నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున అంబులెన్స్ మంజూరు చేయాలని వైసిపి నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి) అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ను కోరారు.గూడెం కొత్త వీధి మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసిన అంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అత్యవసర పరిస్థితులలో రోగులను మైదాన ప్రాంతాలకు తరలించడానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే అంబులెన్స్ మంజూరు చేయాలని ఆయన కలెక్టర్‌ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆర్.వి. నగర్ గ్రామస్తులు, రాజారావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ అంటూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పెద్దల ప్రశంసలు.

.ఓట్ చోర్ గద్ది చోడ్ సంతకాల సేకరణ జాబితాను వైయస్ షర్మిల రెడ్డి కు అందజేసిన పార్టీ శ్రేణులు.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 06 పెన్ పవర్.**ఓట్ చోర్ గద్దీ ఛోడ్ అంటూ.సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా.కురుపాం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిష్ఠాన వర్గం ఆశించిన రీతిగా అధిక మొత్తంలో సంతకాల సేకరణ నిర్వహించి అరకు పార్లమెంట్ పరిధిలోగల అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటికంటే మిన్నగా చేపట్టి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పెద్దల చేత శభాష్ అనిపించుకున్నారుఈ మేరకు బుధవారం ఆంధ్ర రత్న భవన్ విజయవాడలో జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డితో పాటుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులైన జెడి శీలం,మస్తాన్ వలీలు ప్రశంసిస్తూ.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ గా ఇది మీ పని తనానికి గీటు రాయి అంటూ తనకు కితాబు ఇచ్చినట్లుగా సంభందిత నియోజక వర్గ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.పార్టీలో గల నాయకులు,కార్యకర్తలు అందరి సమిష్టి కృషి అని,ఇందుకు అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దత్తే ఇందుకు దోహదపడిందని ఆయన తెలిపారు.

# జర్రెల పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## 3.50 లక్షల నిధులతో సీసీ రోడ్ శంకుస్థాపన





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జర్రెల పంచాయతీ పరిధిలోని కొండకించంగి, లబ్బంగిగుంట గ్రామాల్లో గురువారం 3.50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని గూడెం కొత్త వీధి టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, స్థానిక సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు.కొండ కించంగి ఘాటి రోడ్డు మరమ్మత్తులను 70 మీటర్ల పొడవుతో పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టారు.ఈ కార్యక్రమంలో జర్రెల గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్ల సంతోష్, పీ బాబురావు (యూనిట్ ఇంచార్జ్), బి. రాజుబాబు (బూత్ ఇంచార్జ్), టీడీపీ నాయకులు ఎం. రంగారావు, ఎస్. అనిల్, ఎం. చిన్నబ్బాయి, వైసీపీ గ్రామ పెద్ద కొర్ర సీతారాం, పి. రాంబాబు, బిజెపి రామచందర్, పిసా అధ్యక్షులు అప్పారావు, నాగేశ్వరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింహాచలం పుణ్యక్షేత్రంలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, టెన్ పవర్, నవంబర్ 6 :** విశాఖపట్నం సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో గురువారం నాడు శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు, అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. ఉదయం వేకువ జామున అర్చకులు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు.

వేదపండితుల వేదమంత్రాల ఘోష, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ, ఆలయ అధికారులు ఆధ్వర్యంలో 108 బంగారు పుష్పాలతో స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు శ్రీ స్వామివారికి బంగారు పుష్పాలతో పూజలు సమర్పించి, భక్తుల సంకల్పాలను స్వామివారి సన్నిధిలో సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తి భావంతో నిండిపోయింది. స్వర్ణ పుష్పార్చనను ప్రత్యక్షంగా దర్శించిన భక్తులు ఆత్మీయ ఆనందంతో తరిచి, తమ జీవితంలో భాగ్యవంతులమయ్యామని తెలిపారు. సాయంత్రం వరకు కొనసాగిన ఈ మహోత్సవంలో స్వామివారి సేవలు, నాదస్వర వాయిద్యాలు, వేదపఠనాలు ఆలయ వాతావరణాన్ని దివ్యంగా మలిచాయి. అంతిమంగా, ఈవో వేదపండితులు, సిబ్బంది అందరూ కలిసి స్వామివారి దివ్య కృపకోసం ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# సింహాచలంలో అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 6, 2025:**ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవమైన సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం నాడు నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పాంచరాత్రాగమ శాస్త్రవిధానానుసారం, అర్చక స్వాములు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కలసి కల్యాణ మండపంలో అధిష్ఠింపజేశారు. ఆపై నిత్యకళ్యాణ సేవకు హాజరైన భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కళ్యాణోత్సవంలో భాగంగా కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర%-%బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల వంటి సంప్రదాయ కార్యక్రమాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించబడ్డాయి. అర్చక స్వాముల మంత్రోచ్చారణల మధ్య వేదఘోషల నడుమ మంగళాశాసనాలు ఘనంగా జరిగాయి. తదనంతరం భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనాన్ని కల్పించడంతో భక్తులు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, సేవకులు సమష్టిగా కృషి చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి మాట్లాడుతూ "భక్తుల విశ్వాసం, ఆరాధనతో ప్రతిరోజూ జరుగుతున్న నిత్య కల్యాణం మరింత వైభవంగా జరుగుతోంది. స్వామివారి కృపతో సర్వ భక్తులకు మంగళమయం చేకూరాలని కోరుకుంటున్నాము" అన్నారు.

# విద్యా, క్రీడా రంగాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గంటా







**భిమిలి ,పెన్ పవర్,నవంబర్ 06:** విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తోందని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపు రం హైస్కూల్‌లో అండర్17 జిల్లా స్థాయి కబడ్డీ, ఖో–ఖో పోటీలను ఆయన గురువారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ కల్పించనున్నట్టు వెల్లడించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని పక్కనబెట్టి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 17 వేల పోస్టులను భర్తీ చేశారని, ఇకపై ప్రతి సంవత్సరం కొత్త టీచర్ల నియామకాలు జరుగుతాయని గంటా తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకపోవడంతో విద్యా వ్యవస్థ దెబ్బతిందని విమర్శించారు.విద్యార్థుల భోజనా నికి స్కూల్‌లో డైనింగ్ హాల్ లేకపోవడాన్ని గతంలో గమనించడంతో తక్షణమే స్పందించి డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించానని తెలిపారు. ఇందుకు విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌మా స్టర్ కామేశ్వరరావు, ఎమ్మార్వో శ్రీనుబాబు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, గాడు వెంకటప్పుడు, గంద్రెడ్డి సోమినాయుడు, బమ్మిడి ఉమాదేవి, కోరాడ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

రూ 4.5 కోట్ల వ్యయంతో ఎస్సీ బాయ్స్ హాస్టల్‌కు శంకుస్థాపన

జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు గురువారం శంకుస్థాపన చేశారు. అధునా తన వసతులతో నిర్మించనున్న ఈ భవన నా ణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడ దని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డెన్ బి.సత్యన్నారాయణ, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, సరగడ అప్పారావు, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర మెట్ట దేవాదాయ భూముల సమస్యకు మూడు నెలల్లో పరిష్కారం



- ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీ
- జనవాహిని వేదికలో భాదితుల నుంచి మెమొరాండం స్వీకరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 06 :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని వెంకటేశ్వర మెట్ట దేవాదాయశాఖ భూముల సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తానని శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.జీవీఎంసీ 33వ వార్డు కుమ్మరి వీధిలో నిర్వహించిన జన వాహిని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ టిడిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ విల్లూరి చక్రవర్తి, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తిరుమలదేవి చక్రవర్తి, అలాగే వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భాదితులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్య లను వివరిస్తూ మెమొరాండం సమర్పించారు.

సర్వే నంబర్లు 1261 మరియు 1450లో ఉన్న భూములు దేవాదాయశాఖ భూములుగా గుర్తించబడటంతో ప్రజలు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. బ్యాంకు లోన్లు పొందడం, ఇళ్ల మరమ్మత్తులు చేయించడం వంటి సౌకర్యాలన్నీ ఆగిపోయాయని వివరించారు.

ఈ సందర్భంగా విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ, అసెంబ్లీలో ఈ అంశాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ పలుమార్లు ప్రస్తావించారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. మొత్తం 20 ఎకరాల భూమిని ఎండోమెంట్ భూములుగా చూపించడం వలన స్థానికులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని పేర్కొన్నారు. దేవాదాయశా ఖకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయిస్తే స్థానికులకు ఎటువంటి అభ్యంతరం లేదని ఎండోమెంట్ అధికారులు కూడా అంగీకరించిన ట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారమ వుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను స్థానికు లు శాలువాతో సత్కరించారు. భాదితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు వార్డు ప్రజల తరఫున విల్లూరి చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. శెట్టి శ్రీను, హానరరీ ప్రెసిడెంట్ శరగడం మోహనరావు, సభ్యులు కోరుబిల్లి త్రినాథ్, ఎల్లపు గోపాలరావు, సూరిశెట్టి చిట్టినా యుడు, వేగి వెంకట అప్పారావు (నారాయ ణ కాలేజ్), పీలా రవి, పెంటకోట వెంకట, చిప్పాడా అప్పారావు, తనకాల గోవింద్, సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి, ఆర్. అరుణ, గందా సత్య, యశోద, బొడ్డేటి బిందు, బూబమ్మ, కిల్లో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రింతాడ విద్యార్థిని ఎంపిక



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6:**రాష్ట్ర స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు గూడెం కొత్త వీధి మండలానికి చెందిన గిరిజన విద్యార్థిని ఎంపికయ్యింది. కె. శ్యామలదేవి, రింతాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని, అనకాపల్లి జిల్లా కె. కోటపాడు లో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. శ్యామలాదేవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు, దేముడు, పీడీ జ్ఞానేశ్వరరావు వెల్లడించారు.ఆమెను పోటీల కోసం ప్రత్యేక శిక్షణ మరియు తర్ఫీదు అందించనున్నారు.పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 2025 విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖ పెన్ పవర్ నవంబర్ 6:** డిసెంబర్ 9 నుండి 11 వరకూ సెయింట్ ఆంథోనీ ఓల్డ్ తెలుగు ప్రైమరీ స్కూల్ లో జరిగే 3వ మెగా చిల్డ్రన్స్ ఫెస్టివల్ విశాఖ బాలోత్సవం యొక్క పోస్టర్ ను ఈ రోజు అల్లూరి విజ్ఞాన కేంద్రం లో పాత్రికేయుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు విశాఖ వ్యాలీ రోటరీ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఎం. వి. జానకిరామ్, బాలోత్సవం అధ్యక్షులు శ్రీ పి. రఘు, ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ఎస్. రాజేశ్వరరావు, కోశాధికారి సి హెచ్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీమతి వై.మోదాంబికాదేవి,సర్వశ్రీ దండు నాగేశ్వరరావు, శ్రీ ఎల్లాజీ, బుజ్జి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశ్వరరావు మాట్లాడుతూ వరుసగా 3 వ సంవత్సరం బాలోత్సవాన్ని కూడా సెయింట్ ఆంథోనీ స్కూల్ లోనే నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకరిస్తున్న స్కూల్ యాజమాన్యానికి ముఖ్యంగా ఫాదర్ రత్నకుమార్ ధన్యవాదములు తెలియజేస్తున్నామని, ఈ సారి బాలోత్సవాన్ని విశాఖ వ్యాలీ రోటరీ తో కలిసి నిర్వహిస్తున్నామని ఇప్పటికే నగరంలోని 52 మంది ప్రముఖులతో ఆహ్వానసంఘాన్ని ఏర్పాటు చేసేమని, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ , జీవీఎంసీ కమీషనర్ కేతన్ గర్గ్ , డిఈఓ ఎన్. ప్రేమా కుమార్ ఆహ్వాన సంఘంలో గౌరవ అతిధులుగా ఉండడానికి అంగీకరించారని, బాలోత్సవం యొక్క బుక్ లెట్స్ ను కార్యకర్తలు స్కూల్స్ కు తీసుకు వెళ్లి అందించడం మొదలయ్యిందని తెలియజేసేరు.

అధ్యక్షులు జానకి రాం మాట్లాడుతూ విశాఖ బాలోత్సవం నిర్వహణ లో విశాఖ వ్యాలీ రోటరీ కి భాగస్వామ్యం కల్పించడం ఎంతో ముదావహమని, బాలోత్సవాన్ని విజయవంతం చెయ్యడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

అధ్యక్షులు శ్రీ రఘు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారందరికీ సర్టిఫికెట్స్, విజేతలకు జ్ఞాపికలు ఇస్తామని క్రిందటిసారి 8000 మంది పిల్లలు పాల్గొన్నారని, ఈసారి అంతకన్నా ఎక్కువమంది పాల్గొనే అవకాశం వుందని తెలిపారు. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ 76 ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని ఇందుకు నగరంలో నిష్ణాతులైన 100 మంది కవులు, నాట్యగురువులు, గాయకులు, చిత్రకారులు, తెలుగు పండితులతో మాట్లాడి జడ్జీలుగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కోశాధికారి శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ బాలోత్సవంలో పాల్గొనే వారందరికీ భోజనం, బ్రేక్ఫాస్ట్,స్నాక్స్ ఉచితంగా ఏర్పాటు చెయ్యడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మరో ఉపాధ్యక్షులు శ్రీ బుజ్జి మాట్లాడుతూ ఎంతో ఘనంగా జరిగే ఈ బాలోత్సవంలో నగరంలోని అన్ని స్కూళ్ల నుండి పిల్లలు పాల్గొనేటట్లు ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ సహకరించాలని విజ్ఞప్తి చేసేరు.

# హౌసింగ్ బిల్లులు చెల్లించాలని 10న ధర్నా - గిరిజన సంఘం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.**పిఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని ముంచంగిపుట్టు తహసిల్దార్ కార్యాలయంలో ఈ నెల10న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం నేతలు పిలుపునిచ్చారు. గురువారం బల్లుగూడ, మొండిగుమ్మ గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను, లక్ష్మీపురం సర్పంచ్ కె త్రినాద్ లు మాట్లాడుతూ.. పీఎం జన్మన్ గ్రామీణ హౌసింగ్ లబ్ధిదారుల బకాయి బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని, జనరల్ హౌసింగ్ కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలు పాటు పీఎం జన్మన్ హౌసింగ్ బిల్లులు జమ కాకపోవడంతో ఉన్న గృహాలను తీసేసి చిన్న చిన్న షెడ్లు నిర్మించి తీవ్ర ఇబ్బందుల మధ్య లబ్ధిదారులు జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణలు చేపట్టి అప్పులు పాలయ్యారని, అప్పులు ఇచ్చినవారు ఇంటికి వచ్చి ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ బకాయి బిల్లులను చెల్లించాలన్నారు. పీఎం జన్మన్ నుండి రోడ్లు మంచి నీరు కరెంట్ సౌకర్యం కాల్పించాలని కోరారు. ఈనేపద్యంలోనే ఈ నెల 10తేదీన మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ధర్నాకు ప్రజలందరూ విధిగా హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి నరసయ్య, నాయకులు ఆర్ దేవన్న, పిఎం జన్మన్ గృహ లబ్ధిదారులు కె చిరంజీవి, కామేశ్వరరావు, జి నరేష్,బాలన్న ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యే ప్రాధాన్యం - ప్రజలతో భేటీ అవుతూ స్పందన చూపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 06 :**నగర ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన నగరాధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్గురువారం నీలమ్మ వేపచెట్టు ఎదురుగా ఉన్న మహా త్మా గాంధీ కళ్యాణ మండపంలో నిర్వహించి న జనవాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

32, 33వ వార్డుల ప్రజల నుంచి వచ్చిన వివిధ అర్జీలు ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి, అధికా రుల సమక్షంలోనే పరిశీలించి తక్షణ చర్య లు చేపట్టారు. సమస్యల పరిష్కారానికి సంబం ధించి సంబంధిత శాఖాధికారులకు తగిన సూ చనలు జారీ చేశారు.ప్రజలకు దగ్గరగా ఉండి, వారి సమస్యలను విన్నూత్నంగా పరిష్కరిం చేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ముద్దొచ్చే మందారం.. ముద్దాడిన చంద్రబింబం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6 :**మందారం మరియు చంద్రుడు ముద్దాడుతున్నారు.కార్తీక పౌర్ణమి రాత్రి, గూడెం కొత్త వీధి – దొడ్డి కొండలో మందార పువ్వుల దగ్గర చంద్రుడు ఎంతో ప్రకాశవంతంగా కనిపించాడు. పువ్వులు చుట్టూ "ముద్దాడుతున్నట్లే" కనిపించిన, ఈ మనోహర దృశ్యాన్ని పెన్ పవర్ కెమరాలో బంధించింది.



# కొండారెడ్డి అరెస్టు రాజకీయ కక్షతోనే కుట్ర

- వైయస్సార్సీపీ నేతల ఆగ్రహం
- సీసీటీవీ ఫుటేజ్‌లో ఎఫ్ఐఆర్ వివరాలు తప్పుడు అని తేల్చిన వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు, గుడివాడ అమర్నాథ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 06** :విద్యార్థి నేత కొండారెడ్డిపై నమోదు చేసిన డ్రగ్స్ కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపే అని వైయస్సార్సీపీ నేతలు తీవ్రంగా విమర్శించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అనకాపల్లి జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నా థ్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు తెలిపారు"ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నించినందుకే కొండారెడ్డిపై కుట్రపూర్వకంగా తప్పుడు కేసు బనాయించా రు" అని అన్నారు.

"అక్రమ అరెస్టు – సాక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి"

కొండారెడ్డి అరెస్టుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, జీపీఎస్ ట్రాకింగ్ డేటా ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన సమయాలు పూర్తిగా తప్పుడు అని నేతలు తెలిపారు. నవంబర్ 2వ తేదీ సాయంత్రం 5.40 గంటలకు అరెస్ట్ చేశామని ఎఫ్ఐఆర్‌లో రాసినా, ఫుటేజ్ ప్రకారం ఉదయం 7.10 గంటలకు మద్దిలపాలెం వద్దే టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

కెకె రాజు మాట్లాడుతూ, "కొండారెడ్డి తండ్రి సేకరించిన ఆధారాల ప్రకారం, పోలీసులు ముందుగానే రాసుకున్న కథ ప్రకారం న్యాకో లనీ ప్రాంతంలో అరెస్ట్ చేసినట్టుగా తప్పుడు ఆధారాలు సృష్టించారు. స్వాధీనం చేసుకున్న ఓలా స్కూటర్‌ను పోలీసులు ఉద్దేశపూర్వకంగా 14 కిలోమీటర్లకు పైగా నడిపి ఫేక్ డేటా సృష్టించారు. ఇది స్పష్టమైన అక్రమం" అని తెలిపారు.

"టీడీపీ స్క్రిప్ట్ ప్రకారం పోలీసులు పనిచేస్తున్నారు"

"సాయంత్రం అరెస్ట్ చేశామని చెబుతూనే, తెల్లవారుజామునే టీడీపీ సోషల్‌మీడియా అకౌంట్లలో కొండారెడ్డి ఫోటోలు పోస్ట్ చేయడం ఎలా సాధ్యం? పోలీసులు టీడీపీకి ముందే సమాచారం ఇచ్చారా? లేక వారే ఆదేశాలపై పనిచేస్తున్నారా?" అని గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు.ఆయన అన్నారు, "వైయస్సార్సీపీ విద్యార్థి విభాగ నాయకుడిపై ఈ విధంగా అక్రమ చర్యలు చేయడం ప్రభుత్వం నీచరాజకీయాల నిదర్శనం. తాను ఏ తప్పూ చేయలేదని, ఏ పరీక్షకైనా సిద్ధమని కొండారెడ్డి జడ్జి ఎదుట స్పష్టంగా చెప్పాడు. అయినా ప్రభుత్వం కుట్రలతో విద్యార్థుల జీవితాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తోంది" అని అన్నారు.

"ఏయూ ప్రతిష్ఠను దిగజార్చే కుట్ర"

కెకె రాజు మాట్లాడుతూ, "కొండారెడ్డి ఏయూలో చదువుతున్నాడంటూ తప్పుడు వార్తలు రాయించి, ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చాలనే కుట్ర జరుగుతోంది. వాస్తవానికి ఇతర ఇద్దరు విద్యార్థులు దాడి ఇంజనీరింగ్ కాలేజ్, గీతం యూనివర్సిటీలకు చెందినవారు. వారి పేర్లను మాత్రం బయటపెట్టలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"హోంమంత్రి సమాధానం చెప్పాలి"

హోంమంత్రి అనిత వైయస్సార్సీపీ నాయకులపై అవాస్తవ వ్యాఖ్యలు చేయడం తగదని, "విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం వ్యవహరిస్తున్నారు" అని నేతలు విమర్శించారు."తప్పుడు కేసుతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చంద్రబాబు, లోకేశ్‌లు స్క్రిప్ట్ రాశారు. పోలీసులు ఆ స్క్రిప్ట్‌నే అమలు చేస్తున్నారు" అని గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

"న్యాయపోరాటం కొనసాగుతుంది"

"కొండారెడ్డి కుటుంబానికి వైయస్సార్సీపీ పూర్తి అండగా ఉంటుంది. పార్టీ తరఫున న్యాయపో రాటం చేస్తాం. ఈ తప్పుడు కేసు వెనుక ఉన్న అసలు కుట్రలను బయటపెడతాం" అని వారు ప్రకటించారు.

## మామిడి రమ్యకు మిర్రర్ రైటింగ్ లో డాక్టరేట్ -ప్రేరణగా నిలిచిన యువతీ






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలసకు చెందిన యువ రచయిత్రి మామిడి రమ్య ఇప్పుడు గర్వంగా డాక్టరేట్ పొందారు. ఒయాసిస్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి ఆమె మిర్రర్ రైటింగ్‌లో చేసిన కృషి, ప్రతిభకు గుర్తింపు లభించింది.మిర్రర్ రైటింగ్‌లో ఇప్పటికే పలు అవార్డులు పొందిన రమ్యకు, తాజాగా డాక్టరేట్ ధృవీకరణ పత్రం ఆన్‌లైన్ ద్వారా అందింది. ఆమె సాధన, పట్టుదల, మరియు సృజనాత్మకత యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి.డాక్టరేట్ అందుకున్న రమ్యకు కుటుంబ సభ్యులు, స్నేహితులు పలు అభినందనలు తెలియజేస్తున్నారు. మామిడి రమ్య యువతలో ప్రతిభ, కృషి, మరియు కలలను సాధించే శక్తి ఉన్నదని సాక్ష్యంగా నిలుస్తోంది.

## డంపింగ్ యార్డ్ కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తాము.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 06:**జివియంసి. 76వ వార్డు గంగవరం పోర్ట్ రోడ్ లో గల డంపింగ్ యార్డ్ ను గాజువాక నాయకులతో కలిసి పర్యటించిన సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ గాజువాక తెలుగుదేశం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డంపింగ్ యార్డ్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో డంపింగ్ యార్డ్ సందర్శించామని అన్నారు.

డంపింగ్ యార్డ్ పరిసరాలలో వ్యర్థాల వలన స్థానికంగా ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుసుకున్నట్లు తెలిపారు.

జీవీఎంసీ అధికారులను విజయవాడ కార్పొరేషన్ కార్యాలయం రావాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే డంపింగ్ గాడు శాశ్వత పరిష్కారానికి దారి చూపుతామని హామీయిచ్చారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్,గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు, 73వ వార్డు అధ్యక్షులు సింగూరి అనంత్, గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు తమిరె శివప్రసాద్, బీసీ సెల్ నాయకులు సత్యారావు మాధవ్ వెంకటేశ్వరరావు చంద్రరావు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలకు అన్యాయం జరగకూడదు.

- జోన్ వన్ ఆర్ జేడి విజయ భాస్కర్.





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 06.పెన్ పవర్.** మండలంలో జోన్ వన్ ఆర్ జె డి విజయ్ భాస్కర్ గురువారం నాడు పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వినతి మేరకు గతంలో ద్రవ్య సహాయ పాఠశాలలుగా ఉన్నటువంటి దుమ్మంగి,బుద్దిడి,పి ఆమిటి.పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి మూతపడి ఉన్నాయి.వాటిని ప్రభుత్వ పాఠశాలలు గా మార్చుటకు మూతపడిన పాఠశాలను పరిశీలించడం జరిగినది.ఈ పాఠశాలలు కచ్చితంగా అవసరమని ఆ ఊర్లో చదువుకున్న బడి ఈడు పిల్లలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు కావలసిన వసతుల ఏర్పాటు చేసేందుకు పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి.చంద్రశేఖర్ కూటమి నాయకులు కద్రక మలేష్.మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో తృప్తి క్యాంటీన్ ప్రారంభం.

ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలలో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు.









**విశాఖ, పెన్ పవర్ నవంబర్ 6:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విశాఖ నగరంలో ప్ర ప్రదమంగా తృప్తి క్యాంటీన్ ఆర్కే బీచ్ సమీపంలో ప్రారంభించడం జరిగిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో, జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్యవేణి లతో కలిసి ఆర్కే బీచ్ లో తృప్తి కాంటీన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రుటా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే ఆశయ సాధన దిశగా ప్రప్రదంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ లో తృప్తి క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో ఐదు క్యాంటీన్లు ప్రారంభించవలసి ఉందని ముందుగా ఆర్కే బీచ్ లో ప్రారంభించడమైనదన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నిర్వహింపబడుతుందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అతి తక్కువ ధరలతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు తృప్తి క్యాంటీన్ లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ తృప్తి క్యాంటీన్లను వినియోగించుకోవాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను, డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నారని , ఆ దిశగా నగరంలో ప్రప్రదంగా తృప్తి క్యాంటీన్ ను ఆర్కే బీచ్ లో ప్రారంభించి ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచామన్నారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగా ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తూ వారికి వ్యాపార మార్గాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రారంభమైన తృప్తి కాంటీన్ లో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ తృప్తి క్యాంటీన్లను మహిళలచే నిర్వహించబడుతుందని మహిళల ఆర్థిక బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తృప్తి క్యాంటీన్లను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ యు సి డి ఏపీడీలు, సిఓలు, రిసోర్స్ పర్సన్లు ,స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణతో పేదల ఆరోగ్యానికి దెబ్బ

జోలపుట్టు పంచాయతీ వైసిపి అధ్యక్షుడు సీసా దశరథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే పేదల ఆరోగ్యానికి పెద్ద దెబ్బ అని జోలపుట్టు పంచాయతి వైసిపి అధ్యక్షుడు సీసా దశరథ్ అన్నారు. ఈ సంధర్భంగా గురువారము ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణను కుయిలంగి, మొంజాపుట్ గ్రామాలలో నిర్వహించమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణతో పేద విద్యార్థులకు అధిక ఫీజులు వల్ల వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ సంస్థల చేతులకు వెళ్తాయని, అవి పేదల ఆరోగ్య సంరక్షణపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు సర్పంచ్ నిలకంఠం, వైస్ సర్పంచ్ బోడ్నాయిక్ రాంచందర్, పార్టీ సలహాదారులు ఎండి సులేమాన్, పంచాయితీ వైసిపి కార్యదర్శి గడుతుల గణపతి, నాయకులు భగత్ రామ్, బుద్ధ, కామేశ్వరావు, చిక్కు, బలరాం, భగవాన్, సుభా, విజయకుమార్, చిన్నబాబు, మచ్చేరాజు, నాగేష్, సోమర, గురుమూర్తి, రామూర్తి, గున్నయ్య వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ లబ్ధిదారులు వలస వెళ్లకూడదు



- గ్రామాలలో వంద రోజుల పని దినాలు కల్పిస్తాం.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మరావు.

**ముంచంగిపుట్టు, పెన్పవర్, నవంబర్ 06.** ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని దినాలు కల్పిస్తామని, ఎవరు వలస వెళ్లొద్దని ఉపాధి హామీ పథకం లబ్ధిదారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి హామీ ఇచ్చారు. మండలంలో గల పెద్దగూడలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పని దినాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ లో భాగంగా టెర్రసింగ్, మొక్కలకు గొప్పులు తీయడం, కంచెలు కట్టడం వంటి పనులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కల్పిస్తామన్నారు. పంచాయతీల గల పలు సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చినట్లు టిడిపి మండల ట్రెజరర్ వంతల జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు






మద్దతు ధరల గోడ పత్రికను ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ ఊర్మిళ.

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 6:–** ఖరీఫ్ కాలం ప్రారంభానికి ముందే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ శాఖ ద్వారా కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం హర్షనీయమని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిలో ఊర్మిళ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగన్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రభుత్వం విడుదల చేసిన వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర గోడపత్రికను మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, ఇతర నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ఖరీఫ్ కాలం ప్రారంభానికి ముందే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడం సంతోషకరమన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ఉత్పత్తులకు గతంలో ముందుగా గిట్టుబాటు ధర కల్పించిన దాఖలాలు లేవన్నారు. దానివలన దళారులను నమ్మి రైతులు ఆర్థికంగా నష్టపోయే వారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు తలెత్తకూడదనే సదుద్దేశంతో మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించిందన్నారు. మార్కెటింగ్ రంగంలో పోటీ పెరగాలని తద్వారా రైతులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలకు మెరుగైన మద్దతు ధర రావాలన్నారు. దీనికోసం అవసరమైతే ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి పోటీని పెంచుతుందన్నారు. మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా ఈ పంట లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. డైరెక్టర్ బేతాళుడు మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు మార్కెటింగ్ శాఖ ముందస్తు ఆలోచనలలో భాగంగా నేడు గిట్టుబాటు ధరల గోడపత్రికను ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధర కల్పించక ముందే రైతులు తమ అవసరాల నిమిత్తం అమ్ముకుని ఆర్థికంగా నష్టపోయే వారన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇటువంటి అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెన్నకేశవ నాయుడు, సేవా ఈశ్వరమ్మ, వరలక్ష్మి లతోపాటు నాయకులు షేక్ ఖాసిం వల్లి, రాజ్ కుమార్, మధు, గోపీనాయక త్రినాధ్, కుమార్, మార్కెట్ యాడు ఉద్యోగి గోకాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏ పి ఎఫ్ డి సి సంస్థను రక్షించుకుంటూ సమ్మెను కొనసాగిస్తాం







కాఫీ కార్మిక సంఘం హెచ్చరిక,

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 6 :–** ఏపీఫ్ డి సి పనిచేస్తున్న, పర్మినెంట్, రోజువారి, సీజనల్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని, 20 రోజుల క్రితం సంబంధిత యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశారు, యాజమాన్యం స్పందించకపోతే, ఈనెల 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని యాజమాన్యానికి హెచ్చరించారు, అనుకున్నట్టుగానే ఈరోజు నుంచి డివిజనల్ కార్యాలయం ముందు ధర్నాతో ప్రారంభించి యాజమాన్యం చర్చలకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వరకు సమ్మెలోకి వెళ్లాలని కార్మికుల నిర్ణయించారు, చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మెయిన్ రోడ్డు హనుమాన్ జంక్షన్ మీదుగా కాఫీ డివిజనల్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ సుమారు రెండు గంటలు ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ సంస్థను రక్షించుకొంటూనే కార్మికుల సమస్యలపై సమ్మెలోకి ముందుకెళ్తామని యాజమాన్యానికి హెచ్చరించారు, కార్మికుల సమస్యలు పరిష్కారం ఒక భాగం అయితే రెండవది సంస్థ రక్షణకే కార్మికులు ముందున్నారని అన్నారు, గత సంవత్సరం యాజమాన్యానికి కార్మికులకు మధ్య జరిగిన ఒప్పందంలో హెల్పర్ల జీతాలు తప్ప ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని మండిపడ్డారు, వి డి ఏ పాయింట్లకు అనుగుణంగా కేజీ పండ్ల రేటు రోజు కూలి పెంపుదల చేయవలసి ఉండగా కనీసం స్పందించలేదని అన్నారు, పి ఫ్ ఈఎస్ఐ సమస్యల్ని పక్కన పెట్టారని అన్నారు, పర్మినెంట్ కార్మికులు ఉన్న క్వాటర్స్ మరమ్మత్తులు చేయలేదని మండిపడ్డారు, సంస్థ రక్షించాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమని 350 మంది ఉండవలసి ఉండగా, 18, ఏపీసీలు, హెల్పర్లు 17 మందితో సంస్థ నడిపిస్తున్నారని మండిపడ్డారు, గతంలో ఐదు గతంలో 5గురు డిఎం లు ఉండగాగురు డిఎం లు ఉండగా ప్రస్తుతం 3గ్గురు డిఎంయులతోనే నడిపిస్తున్నా రాని మండిపడ్డారు, సంస్థ రక్షణకోసం కాకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు, యాజమాన్యం చర్చలకి ఆహ్వానం పలికింతవరకు సమ్మె కొనసాగు ఉందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జి సత్యనారాయణ, ఇప్పుడు కాఫీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, కో ర్ర రాజుర్ర రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ కనకవల్లి, మోరి వెంకటగిరి, రాజారావు, వెంకటేష్, కించ బాబురావు, కోన నాగేష్, కే బాలకృష్ణ బలరాం, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దొంగనోట్ల కలకలం






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** మండల కేంద్రంలో 100 రూపాయలు నకిలీ నోట్లు ప్రత్యక్షం కావటంతో తీవ్ర కలకలం రేపాయి. కాయగూరలు అమ్ముకొనే వంతల ముక్తమ్మకు గుర్తు తెలియని వ్యక్తులు 100 రూపాయల దొంగనోటు ఇచ్చి కాయగూరలు తీసుకొని గుట్టు చప్పుడు కాకుండా పోయారు. మరికొద్ది సేపటికి మరో వ్యక్తి వచ్చి కాయగూరాలు కొన్నప్పుడు చిల్లర ఇచ్చే క్రమంలో సదరు వ్యక్తి ఇది దొంగ నోటు నీకు ఎవరిచ్చారనీ, ఇదీ చెల్లదని చెప్పడంతో ముక్తమ్మ అవాక్కయ్యింది. మండలంలో అమాయక గిరిజన మహిళలు వ్యాపారం చేస్తుండడం, చదువు రాకపోవడంతో దానిని ఆసరాగా చేసుకొని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ఈ విధంగా చేస్తున్నారని వాదన వినిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దృష్టి సారించి దొంగనోట్లు ముఠా సభ్యులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు. ముక్తమ్మకు చదువు రాకపోవడంతో పాటువయస్సు రిత్యా ముసలమ్మ కావడంతో ఇదే అదునుగా చేసుకొని సదరు వ్యక్తులు 100 రూపాయలు నోటు ఇచ్చి కాయగూరలు తీసుకొని గుట్టు చప్పుడు కాకుండా జారుకున్నారని, 100, 200,500 రూపాయల దొంగ నోట్లు వారపు సంతల్లో హల్ చల్ అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఒకటికి రెండుసార్లు పరిశీలించి డబ్బులు తీసుకోవడం మంచిదని పలువురు సూచిస్తున్నారు.

# కార్యకర్తల కోసం నా - కార్యకర్త అనే కార్యక్రమం - పల్లా



**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 06:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నా కార్యకర్త అనే కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక సమన్వయకర్త ఏపీఐసీ డైరెక్టర్ ప్రసాద్ శీను పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తతో మమేకం అవ్వాలని ఆలోచనతో నా కార్యకర్త అనే కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వార్డు స్థాయిలో ప్రతి కార్యకర్తతో నాయకులతో పల్లా శ్రీనివాసరావు స్వయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను, వారికున్న సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడానికి రానున్న కాలంలో కార్యకర్తకు ఏ విధంగా తోడ్పాటుగా ఉండాలని ఆలోచనతో ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథి ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ ప్రతిరోజు 30 నుండి 40 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని వారి సంక్షేమమే ధ్యేయంగా పల్లా శ్రీను పని చేస్తారని, పార్టీ కోసం ఎన్నో ఏళ్ల నుంచి కష్టపడిన ప్రతి సీనియర్ కార్యకర్తను గుర్తుంచుకుంటానని వారి అభిప్రాయాలను కూడా తీసుకొని స్వయంగా తానే పరిష్కరిస్తారని అన్నారు దీనిని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సద్వినియోగ పరుచుకోవాలని ఈ సమావేశంలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో రతన్ కాంత్, విల్లా రామ్మోహన్,లక్ష్మణరావు, గోమాడ వాసు, రెట్టి వాసు, కోవిరి హరికృష్ణ, నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, పోలరాజు , దువ్వి శ్రీను, సూరిశెట్టి పెంటరావు, ఊరుకూటి అప్పలరాజు, తమ్మిన శివ ప్రసాద్, బొడ్డు సత్యారావు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సింగంపల్లి దేముడు, సరోజిని, పద్మ, శ్వేత, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, బాషా, సాయి, కిల్లి సురేష్ , లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

- ఈ నెల 15,16 తేదీలో
- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి
- చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సతీష్.





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 6:–** చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం శిక్షణా రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 15, 16 తేదీల్లో తరగతులు జరుగును . ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. స్వామి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సుమారు 100 మంది వర్కింగ్ జర్నలిస్టులు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొననున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తొలిసారిగా ఇలాంటి శిక్షణా తరగతులు జరుగుతుండటంతో స్థానిక జర్నలిస్టుల్లో ఉత్సాహం నెలకొంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. స్వామి గురువారం చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్), ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సబ్బితి వనరాజు లతో కలిసి మండల పరిషత్ సమావేశ మందిరంలోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న పాత్రికేయులు ఆధునిక మీడియా సాంకేతికతలు, న్యూస్ ప్రెజెంటేషన్, ఫీల్డ్ రిపోర్టింగ్, ఫ్యాక్ట్ చెకింగ్ వంటి అంశాల్లో ప్రావీణ్యం సాధించడం అవసరం. ఈ శిక్షణా తరగతులు వారికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఏజెన్సీ ప్రాంతం చింతపల్లి ఇలాంటి ప్రొఫెషనల్ శిబిరానికి వేదిక కావడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రెష్ అకాడమీ చైర్మన్ సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు మార్గదర్శనం చేయనున్నారు. శిక్షణలో జర్నలిస్టిక్ ఎథిక్స్, డిజిటల్ మీడియా వినియోగం, ఫోటో జర్నలిజం, రిపోర్టింగ్ స్ట్రాటజీస్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సభ్యులు విజయ్, కుడిపూడి వెంకటరమణ, గబ్బాడి నాగేశ్వరరావు, పేయ్యాల శ్రీనివాస్, పాంగి సురేష్‌కుమార్, చల్లంగి నరేష్‌కుమార్, సిహెచ్ శ్రీనివాసరావు, వరప్రసాద్, వంకల కోటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై తరలిస్తున్న రూ.6 లక్షల గంజాయి పట్టివేత

- 120 కిలోల గంజాయి సీజ్
- నలుగురు అరెస్ట్
- ఆటో, మొబైల్స్ స్వాధీనం.





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 6 :–** ఒరిస్సా రాష్ట్రం నుంచి చెన్నైకి అక్రమంగా తరలిస్తున్న రూ. 6 లక్షల విలువైన 120 కిలోల గంజాయిని చింతపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి సీఐ వినోద్ బాబు వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్సైలు వెంకటరమణ, వెంకటేశ్వరరావు నేతృత్వంలో పోలీసులు అంతర్ల కూడలి వద్ద గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా ఒక ఆటో రావడంతో దాన్ని ఆపి పరిశీలించగా, అందులో భారీగా గంజాయి బస్తాలు ఉన్నట్లు బయటపడింది. పోలీసులు వెంటనే స్పందించి, పారిపోవడానికి యత్నించిన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చెన్నైకు చెందిన షకీలా, అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పసరాడ గ్రామానికి చెందిన విజయ%–%రాజబాబు దంపతులు, అలాగే చింతపల్లి మండలం బలపం పంచాయతీ ఏకవలసపల్లి గ్రామానికి చెందిన నాని కలిసి ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి కొనుగోలు చేసి చెన్నైకి తరలిస్తున్నట్లు తేలింది. పోలీసులు 120 కిలోల గంజాయి, ఆటో, నిందితుల వద్ద ఉన్న 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురు నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో కానిస్టేబుల్ సురేష్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలపట్నంలో యువకుడు అదృశ్యం

- వివాహ నిశ్చితార్థం తర్వాత కలహం
- ఆచూకీ కోసం గోపాలపట్నం పోలీసులు గాలింపు



**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబరు 6 :** విశాఖ జిల్లా, గోపాలపట్నం ప్రాంతంలో ఒక యువకుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ విషయమై బండారు భాస్కర్ అనే యువకుడు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తాను మరియు తన అన్నయ్య బండారు దిలీప్ (వయసు 29) కలిసి ఎన్ఏడి జంక్షన్ సమీపంలోని పాత గోపాలపట్నంలో మైత్రా డెలివరీ సర్వీస్ ఆఫీసు నిర్వహిస్తున్నారు. ఆ ఆఫీసులో మొత్తం 15 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, అందులో దివ్య అనే మహిళా సిబ్బందితో తన అన్నయ్యకు స్నేహం ఏర్పడిందని తెలిపారు.

తాజాగా, అక్టోబర్ 31న దిలీప్‌కు తన బంధువుల అమ్మాయితో నిశ్చితార్థం జరిగిందని చెప్పారు. ఈ విషయం దివ్యకు తెలిసిన తర్వాత, నవంబర్ 5న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కార్యాలయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు భాస్కర్ తెలిపారు. వివాదం తర్వాత దివ్య తన మొబైల్ ఫోన్, ఆఫీస్ కౌంటర్ తాళాలు అక్కడే వదిలేసి, డెలివరీకి సంబంధించిన రూ.20వేలు నగదు తీసుకుని బయటకు వెళ్లిపోయిందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తరువాత నుండి దిలీప్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో నవంబర్ 6న గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తప్పిపోయిన వ్యక్తి వివరాలు:

పేరు: బండారు దిలీప్, వయసు (29) సంవత్సరాలు, ఎత్తు 5 అడుగులు 6 అంగుళాలు, రంగు: తెలుపు ధరించిన దుస్తులు బ్లూ షర్ట్, బ్లాక్ ప్యాంట్, మొబైల్ నంబర్: 82475 69812 పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దిలీప్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ సన్యాసినాయుడు తెలిపారు.

## మద్ది అంజన్నకు లక్ష విరాళం ఇచ్చిన శ్రీ రామమూర్తి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 6.** జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గోపాలపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన వెలగ శ్రీరామమూర్తి మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. తన కుమారుడు తేజ పుట్టినరోజు పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం ప్రక్కన ఉన్న గురవాయి గూడెం లో కొలువై ఉన్న శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి లక్ష గులాబీలు, తమలపాకులు తో అభిషేకం, సింధూరం పూజ వంటివి చేపట్టారు. అనంతరం అక్కడ జరిగే నిత్య అన్నదానానికి తన కుమారుని పేరున లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు.

## రోజుకు రెండు సార్లు బ్రష్ చేస్తే దంతాలకు రక్షణ

- డా. అడ్డాల సత్యనారాయణ
- శుభ్రమైన బ్రష్ వినియోగం, సకాలంలో మార్పు కీలకం



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 6 :**రోజుకు రెండు సార్లు –ఉదయం , రాత్రి పళ్లు శుభ్రం చేసుకోవడం ద్వారా దంతాలను కాపాడుకోవచ్చని ప్రసిద్ధ దంత వైద్యుడు డా. అడ్డాల సత్యనారాయణ సూచించారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం మరియు కాకినాడ ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుభ్రమైన బ్రష్ వినియోగించడం, ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రష్ మార్చడం ద్వారా చిగుళ్లకు, దంతాలకు హానికర బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించవచ్చని తెలిపారు. కొంతమంది వంగిపోయిన, రంగు మారిన, బిరుసుగా ఉన్న బ్రష్‌లను నెలల తరబడి ఉపయోగించడం వల్ల చిగుళ్లు దెబ్బతింటాయని, నోట్లో సంక్రమణలు ఏర్పడే అవకాశం పెరుగుతుందని హెచ్చరించారు. పళ్లు తోమిన తర్వాత బ్రష్‌ను శుభ్రమైన నీటితో కడిగి, గాలి తగిలే చోట ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, రేలింగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రానికి రూ.3 లక్షల ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ





- భవిత కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ
- వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం, నవంబర్ 6 పెన్ పవర్:** రామచంద్రపురం మండలంలోని భవిత కేంద్రానికి రూ.3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మండలంలోని తీవ్ర స్థాయి దివ్యాంగులు, మంచానికే పరిమితమైన పిల్లలకు భవిత కేంద్రం ద్వారా మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ అధిక ఖర్చు భరించిన కుటుంబాలకు ఇది ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. భవిత కేంద్రానికి అవసరమైన సదుపాయాలు, పరికరాలు దశల వారీగా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ (జపాన్), సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్య నారాయణ, ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మజ్యోతి, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు, భవిత కేంద్రం సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధి కి పాటుపడాలి

ఘనంగా హితకారిణి సమాజం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం సభ లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:**అసమానతలు లేని సమాజం కోసం, మహిళల విద్య, హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధి కి నూతన కార్యవర్గం పాటుపడాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ( వాసు) అన్నారు. స్థానిక ఎస్ కే వీటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద గురు వారం హితకారిణి సమాజం చైర్మన్ గా నియమితులైన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం సభ ఘనంగా జరిగింది. మాజీ కార్పొరేటర్ వర్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, కూటమి పార్టీల మధ్య ఐక్యతను బలపరిచే విధంగా అన్ని దేవదాయ కమిటీలు వేస్తున్నామని,

మొట్టమొదటిసారిగా ఈ కార్యవర్గంలో ముగ్గురు రెల్లి కులస్తుల సభ్యులను నియామకం జరిపామని అన్నారు. సమాజం కోసం విలువైన ఆస్తులను త్యాగం చేసి కందుకూరి పంతులు సమకూర్చిన ఆస్తులను, విద్యాసంస్థలను గత వైసిపి పాలకులు విద్యాశాఖ, దేవదాయ శాఖల్లో అనాలోచితంగా విభజించారని , ఆ సంస్థల్లో పనిచేసే విద్యార్థులను, ఉద్యోగులను ఇబ్బంది పెట్టారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ వివాదాన్ని, ఇబ్బందులు తొలగించడానికి నోడల్ అధికారిని నోడల్ అధికారిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిష్టాత్మకమైన , సమాజంలో గౌరవం కలిగిన హితకారిణి సమాజం ఆస్తుల పరిరక్షణకు, మౌలిక వసతులు అభివృద్ధికి , విద్యార్థుల , ఉద్యోగుల సంక్షేమానికి కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏకేసి కాలేజీ వద్ద ప్రతిష్టించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండేలాగా ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే వాసు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ, నగరంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిన ఎంతో మంది గొప్ప వ్యక్తులు సేవలు అందించిన హితకారిణి సమాజం పేరు ప్రఖ్యాతలు నిలబెట్టే విధంగా నేటి కార్యవర్గం పనిచేయాలని అన్నారు. గత పాలకులు సమాజం ఆస్తులను దుర్వినియోగం చేయడానికి యత్నాలు చేశారని విమర్శించారు.ప్రజల కోసం నిరంతరం ఆర్థిక ,సామాజిక సేవలు అందించే తమ కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని సమయం వచ్చినప్పుడు తమ సత్తా చూపిస్తామన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, రెండోసారి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కందుకూరి ఆశయస్ఫూర్తిగా సమాజం సంస్థల అభివృద్ధికి తమ కార్యవర్గం పాటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో చల్ల శంకర్రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్, అధ్యక్షుడు అత్తి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం పార్టీల నాయకులు, కార్యకర్తలు , మహిళలు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## పెరికి వలస పంచాయతీ గా గ్రామసభ తీర్మానం





**వై రామవరం పెన్ పవర్ నవంబర్ 6:** రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు గురువారం పెరికి వలస పంచాయతీగా గ్రామస్తులు అందరు తీర్మానం చేయడం జరిగిందని వైరామవరం ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

జీవో ఎంఎస్ నెంబర్ 377 ప్రకారం గుర్తేడు మండలం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం తీర్మానం చేసిందని తెలిపారు. ఇందులో భాగంగానే చింతలపూడి పంచాయతీలో ఉన్న 12 గ్రామాలను గుర్తేడు మండలంలో కలపడం కోసం పెరికివలస పంచాయతీగా తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో చింతలపూడి సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, వైస్ సర్పంచ్ గోపాలరెడ్డి, ఎంపీపీ ఆనంద్, వైస్ ఎంపీపీ జోగిరెడ్డి, గుర్తేడు సర్పంచ్ జి దుష్యంతుడు, వివిధ శాఖల మండలాధికారులు, పిసా కార్యదర్శులు, గ్రామాల ప్రజలు, సచివాలయం సిబ్బంది హాజరైనట్లు తెలిపారు.

## ఏలేరు ప్రాజెక్ట్ లో 20 లక్షల చేప పిల్లలు విడుదల.

మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి: బలసాటి రంగారావు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 6:** మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏలేరు ప్రాజెక్టులో గురువారం 20 లక్షల చేప పిల్లలను ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి విడుదల చేశారు. తొలుత ఏలేరు జలాశయం వద్ద నగర పంచాయతీ కౌన్సిలర్ అలమండ చలమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల మత్స్యకార సంఘాల అధ్యక్షుడు బలసాటి రంగారావు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి ఎన్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం గృహ నిర్మాణం, చేపల వేటకు వలలు, మరబొట్లు ఇవ్వడంతో పాటు అనేక రాయితీలు మత్స్యకారులకు అందిస్తున్నారు అన్నారు. రానున్న కాలంలో మత్స్యకారులకు ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి మత్స్యకారుడు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వి. కృష్ణారావు మాట్లాడుతూ

మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్య విత్తన క్షేత్రంలో పెంచిన మేలు జాతి బొచ్చు,రాగండి జాతి చేప పిల్లలను ఏలేరు జలాశయంలో విడుదల చేయడం జరిగిందని జరుగుతుందన్నారు. ఈ చేప పిల్లలు ద్వారా ఏలేరు జలాశయం పై ఆధారపడి 1500 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి పొందుతాయన్నారు. ఏలేరు జలాశయం ఉన్నటువంటి 6 మండలాలు,21 గ్రామాలకు చెందిన పరిసర ప్రాంతంలో ప్రజలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు , ఒమెగా ఫాటియాసిడ్ అధికంగా కలిగిన సహజ సిద్ధంగా పెరిగిన చేపలు ఆహారంగా లభిస్తాయని అన్నారు. అలాగే ఏలేరు జలాశయంలో చేపల వేట చేయు మత్స్య కారులందరూ బాధ్యతాయుతంగా చేపల వేట చేయాలని,అర అంగుళం కన్నా ఎక్కువ మెష్ సైజు వలలను మాత్రమే ఉపయోగించాలన్నారు. అలమండ చలమయ్య మాట్లాడుతూ స్థానిక మత్స్యకారులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, చాలామందికి ఇల్లు లేవన్నారు. మత్స్యకారులకు కమ్యూనిటీ హాల్ కావాలన్నారు. వేటకు వెళ్లే మత్స్యకారులతో పాటు వ్యాపారం చేసుకునే మత్స్యకారుల కుటుంబాలకు ప్రోత్సాహకరమైన పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. అందరూ వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన వారేననీ, వేటకు వెళ్లలేని వారు మార్కెట్లో వ్యాపారం చేసుకుంటున్నారని వారికి పెట్టుబడులు లేక ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చిన సొమ్ములతో వ్యాపారం చేస్తున్నారని, దీంతో వడ్డీ వ్యాపారులను పెంచడానికి తప్ప ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు అన్నారు. వీరులో ఎక్కువమంది మహిళ ఉంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. వీరికి సబ్సిడీపై పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, వ్యాపార పెట్టుబడులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసేందుకు అధికారులు కృషి చేయాలి అన్నారు. అనంతరం మత్స్య శాఖ అధికారులతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఏలేరు జలాశయంలో 20 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీనివాసరావు, తాళ్ళరేవు ఏ డి ఎఫ్ ఎం.లావణ్య, కాకినాడ ఏ డి ఎఫ్ ఎస్ కె. జాస్మిన్, ఎస్ ఐ ఎఫ్ టి ఏ డి ఎఫ్ ప్రకాష్ రావు, ఉప్పాడ ఎఫ్డిఓ కె. శివరామకృష్ణ, వేట్లపాలెం ఎఫ్డిఓ ఆర్. నూకరాజు, తుని ఎఫ్ డి ఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి. రాజేంద్ర రావు ,స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు చిక్కాల రాజ్యలక్ష్మి, పెంటకోట మోహన్, బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి,జి వి ఎస్ రాజు, సామంతుల కిషోర్,చిక్కాల లక్ష్మణరావు, కోనాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,వాగు రాజేష్, కరోతు గాంధీ, స్థానిక మత్స్యశాఖ సంఘ నాయకులు మత్స్యకారులు పాల్గొన్నారు.

## అమరావతి చుట్టూఓఆర్ఆర్



**రాజమండ్రి, నవంబర్ 6, పెన్ పవర్:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

## రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై




**రాజమండ్రి, నవంబర్ 6, ( పెన్ పవర్:**రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంధ్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేంద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

## పితానికి మంత్రి యోగం..

**ఏలూరు, నవంబర్ 6, పెన్ పవర్:** మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్ కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**విజయనగరం, నవంబర్ 6, పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు.అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఓకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# కావలిలో రెండు గ్రూపులు

**నెల్లూరు నవంబర్ 6, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం మారలేదు. పార్టీ నేతలు కట్టుతప్పుతున్నా సరైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రభావం రాష్ట్రమంతటా కనపడుతుంది. కావలిలోనూ అక్కడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు ఏకమయ్యారు. కావలిలో టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి చెందడంతో ఈ వైషమ్యాలు ఎక్కువయ్యాయి. మాలేపాటి సుబ్బనాయుడు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి, మాలేపాటి సుబ్బనాయుడుకు మధ్య పడటం లేదు. రెండు గ్రూపులున్నాయి. ఈ నేపథ్యంలో నాయుడు మరణంతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సభలను ఏర్పాటు చేసి నేరుగా ఆయనపై విమర్శలు చేశారు. మాలేపాటి సుబ్బనాయుడు అంత్యక్రియలకు కూడా కావ్య కృష్ణారెడ్డి హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. మంత్రి నారాయణ కూడా రెండు వర్గాలకు సర్దిచెప్పలేకపోతున్నారు. ఎవరినీ వెనకేసుకు రాకుండా ఎవరివైపు నిలబడకుండా నారాయణ నియోజజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కావలిలో రెండు గ్రూపులకు చెక్ పెట్టాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివాదానికి చెక్ పెట్టాలంటే స్వయంగా చంద్రబాబు కానీ, లోకేశ్ కాని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. కానీ ఇద్దరికీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించే తీరిక లేదు. ఈ నెలలో విశాఖలో జరగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పైనే ఇద్దరూ ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇటీవల నెల్లూరు అర్బన్ డెవలెప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా మాఫియా డాన్ అంటూ జిల్లా నేతపై చేసిన ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అప్పగించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గొట్టిపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి మధ్య కూడా ఇంకా ఉప్పు, నిప్పులానే ఉంది. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ల మధ్య రగడ కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. తాను విదేశాల నుంచి వచ్చి ఇద్దరితో మాట్లాడతానని చెప్పిన చంద్రబాబు ఆ పంచాయతీని క్రమశిక్షణ సంఘానికి అప్పగించి వెళ్లారు. రేపు ఇరువురు నేతలు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరవుతారు. అయితే గతంలోనూ కొలికపూడి శ్రీనివాసరావు అనేక సార్లు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారని, ఏం జరిగిందని టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు పార్టీ నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టకపోవడంతో అది అన్ని నియోజకవర్గాలకు అంటుకునేలా ఉందన్న ఆందోళన తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తుంది.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...



**విజయవాడ, నవంబర్ 6, పెన్ పవర్:**
ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి%-% తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (%ఎతీఋ.ఖజూ.స్త్రశీజ.అఅ%)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

### 2028 నాటికి చట్టబద్ధత

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సుందర్, అక్షర్ స్పిన్ మ్యాజిక్.. నాలుగో టీ20లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ కొట్టింది. ప్రత్యర్థి ముందు భారీ స్కోర్ ఉంచకపోయినా బౌలింగ్ లో అదరగొట్టి కంగారులను చిత్తు చేసింది. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై 48 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లారు. మొదట బ్యాటింగ్ లో పర్వాలేదనిపించిన టీమిండియా.. ఆ తర్వాత బౌలింగ్ లో అత్యద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఒక మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్, షార్ట్ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. తొలి వికెట్ కు 37 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. షార్ట్ మెరుపులతో ఆస్ట్రేలియా పవర్ ప్లే లో 48 పరుగులు చేసింది. ఉన్నంత సేపు మెరుపులు మెరిపించి షార్ట్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. పవర్ ప్లే తర్వాత ఆస్ట్రేలియా క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోతూ వస్తుంది. మార్ష్ (30), ఇంగ్లిష్ (12) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఆదుకుంటాడనుకున్న టిమ్ డేవిడ్ 14 పరుగులే చేసి ఔటవ్వడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మార్కస్ స్టోయినిస్ ను సుందర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడం.. గ్లెన్ మ్యాక్స్ వెల్ ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేయడంతో మ్యాచ్ ఇండియా వైపు మళ్లింది. 103 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆసీస్ ఛేజింగ్ లో ముందుకు సాగలేకపోయింది. టైలాండర్స్ జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షుయిస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్ కే పరిమితం కావడంతో ఆస్ట్రేలియా 119 పరుగులకే ఆలౌటైంది. ఇండియా బౌలర్లలో వాషింగ్ టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా లకు తలో వికెట్ లభించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్, మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్ ప్లే లో పరుగుల వేగం తగ్గింది. దీంతో తొలి 6 ఓవర్లలో 49 పరుగులు రాబట్టి పర్వాలేదనిపంచింది. తొలి వికెట్ కు 55 పరుగులు జోడించిన తర్వాత అభిషేక్ శర్మ (28) భారీ షాట్ కు ప్రయత్నించి జంపా బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో గిల్ కు జత కలిసిన శివమ్ దూబే టీమిండియా ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు 32 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు భారీ స్కోర్ కు బాటలు వేశారు. దూబే ఔటైనా సూర్య, గిల్ కలిసి పర్వాలేదనిపించారు. భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఒక్కసారి కుదేలయ్యారు. హాఫ్ సెంచరీకి సమీపంలో ఉన్న గిల్ ను ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేస్తే.. వెంటనే సూర్యను బార్ట్ లెట్ పెవిలియన్ కు చేర్చాడు. మూడో టీ20లో సత్తా చాటిన జితేష్ శర్మను జంపా కేవలం 3 పరుగులకే ఔట్ చేశాడు. తిలక్ వర్మ కూడా సింగిల్ డిజిట్ కే ఔట్ కావడంతో ఇండియా 136 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చివర్లో అక్షర్ పటేల్ (21) కొన్ని మెరుపులు మెరిపించి జట్టు స్కోర్ ను 160 పరుగుల మార్క్ కు చేర్చారు.

# దూబే పవర్‌కు కనిపించని బంతి.. కొడితే స్టేడియం బయట పడింది



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ శివమ్ దూబే పవర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున భారీ సిక్సర్లతో విరుచుకుపడే దూబే.. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో ఒక బిగ్ సిక్సర్ కొట్టి ఆశ్చర్యానికి గురి చేశాడు. జంపా వేసిన ఇన్నింగ్స్ 10 ఓవర్ రెండో బంతిని దూబే భారీ సిక్సర్ కొట్టాడు. ఈ లెగ్ స్పిన్నర్ వేసిన ఫ్లయిటేడ్ డెలివరీని దూబే స్ట్రెయిట్ గా కొట్టడంతో బంతి ఏకంగా స్టేడియం ధాటి బయట పడింది. 117 మీటర్లు వెళ్లిన ఈ సిక్సర్ కు స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు షాకింగ్ కు గురయ్యారు. బంతి స్టేడియం ధాటి వెళ్లడంతో కొత్త బంతితో మ్యాచ్ ను కొనసాగించారు. ఈ మ్యాచ్ లో దూబే మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. మ్యాచ్ విషయానికి వస్తే ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో టీమిండియా బ్యాటింగ్ లో పర్వాలేదనిపించింది. మొదట బ్యాటింగ్ చేసి ఒక మాదిరి స్కోర్ కే పరిమితమయ్యారు. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. చివర్లో అక్షర్ పటేల్ 22 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్,మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు



- ప్రపంచకప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు అరుదైన గౌరవం
- జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి
- త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు
- మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మీరు దేశ యువతకు ఆదర్శమంటూ రాష్ట్రపతి ప్రశంస

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం. ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్-ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!





చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com